



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | శనివారం 08-07-2023 | సంపుటి : 04 | సంచిక : 269 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### కాటసాని రాంభూపాల్ రెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే,నంద్యాల జిల్లా అధ్యక్షులు





కర్నూలు, జులై 7విభారె న్యూస్ :కర్నూలు నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు నగరంలోని రామచంద్ర నగర్,శ్రీ సాయిక్రిష్ణ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది.జాబ్ మేళాకు పాణ్యం నియోజకవర్గ శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గ నిరుద్యోగ యువతీ,యువకులు అందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ జాబ్ మేళా నందు గ్రీన్ టెక్,ఆల్ సెక్ టెక్నాలజీస్, అమర్ రాజా బ్యాటరీస్, ఎన్.ఎల్.వి. ఎంటర్ప్రైజెస్,ముత్తూట్ ఫైనాన్స్,ఎన్ లైట్ కాడ్ ఇంజనీరింగ్,భారత్ ఎఫ్.ఐ.ఎన్,ఓమినీ హాస్పిటల్స్, అరబిందో ఫార్మా,నవభారత్ ఫర్టిలైజర్స్, కృష్ణ కాంత్(న్నా),శ్రీధీర కన్ స్ట్రక్షన్స్, వివిధ కంపెనీల ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మేళాలో నిరుద్యోగ యువతీ,యువకులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు.ఈ కార్యక్రమంలో సెట్కూరు సి.ఈ.ఓ. రమణ,జిల్లా ఉపాధి కల్పన అధికారిణి దీప్తి,శ్రీ సాయి క్రిష్ణ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకులు పి. గోవర్ధన్ రెడ్డి,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత రెడ్డి, సీడ్ఆప్ జిల్లా మేనేజర్ కిరణ్,ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయితేజ,కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి,లక్ష్మిరెడ్డి,హనుమంత రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్,వైఎస్ఆర్సిపి నాయకులు సాయి,రంగారెడ్డి, సుకుమార్,భీమ్ శంకర్ రెడ్డి,సుకుమార్ రెడ్డి,శ్రీ సాయి క్రిష్ణ డిగ్రీ కళాశాల సిబ్బంది, నైపుణ్యాభివృద్ధి,శిక్షణ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి కడపలో సిఎంజగన్ పర్యటన



### ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద నివాళి
### సీఎం జగన్ వైఎస్సార్ జిల్లా పర్యటన పూర్తి షెడ్యూల్

అమరావతి,జూలై7 : సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 3 రోజులపాటు వైఎస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. జూలై 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు సీఎం జగన్ పర్యటన ఖరారైంది. 8న ఆయన తండ్రి, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో సీఎం పాల్గొనేందుకు వైఎస్సార్ జిల్లాకు వెళ్తున్నారు. శనివారం మధ్యాహ్నం 2.05 గంటలకు వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ, వైఎస్సార్ ఘాట్‌కు సీఎం జగన్ చేరుకునివైఎస్సార్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులు అర్పించనున్నారు. కార్యక్రమం పూర్తయ్యాక ఇడుపులపాయలో తన నివాసానికి సీఎం జగన్ చేరుకోనున్నారు. వైఎస్ఆర్ జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా సీఎం జగన్ 9వ తేదీ ఉదయం 9.20 గంటలకు గండిపేట చేరుకుంటారు. గండిపేట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వ్యూ పాయింట్‌ను పరిశీలిస్తారు. ఆ తర్వాత సీఎం జగన్ పులివెందుల చేరుకుని నూతనంగా నిర్మించిన మున్సిపల్ ఆఫీసు భవనాన్ని ప్రారంభించనున్నారు. మున్సిపల్ ఆఫీసు ప్రారంభం అనంతరం పులివెందుల, రాణితోపు చేరుకుని నగరవనాన్ని జగన్ ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రంట్ చేరుకుని కెనాల్ డెవలప్‌మెంట్ ఫేజ్ ?1 పనులను ప్రారంభించనున్నారని అధికారులు తెలిపారు. అనంతరం పులివెందులలోని నూతనంగా నిర్మించిన వైఎస్సార్ ఐఎస్‌టిఏ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. పులివెందులలోని ఏపీ కార్లలో ఏర్పాటు చేసిన న్యూ టెక్ బయో సైన్సెస్‌ను సీఎం జగన్ ప్రారంభించున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీకి ప్రారంభోత్సవం చేయనున్నారు. కార్యక్రమం అనంతరం ఇడుపులపాయ చేరుకోనున్నారు. సోమవారం మూడోరోజు సైతం జగన్ వైఎస్సార్ జిల్లాలోనే పర్యటించనున్నారు. 10న ఉదయం 9 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి జగన్ కడప చేరుకోనున్నారు. కడప పట్టణంలోని రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్క్‌తో పాటు పలు అభివృద్ధి పనులనూ ప్రారంభించనున్నారు. అనంతరం కడప నుంచి కొప్పర్తికి జగన్ బయలుదేరి వెళ్లనున్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో అల్ డిక్సన్ యూనిట్‌ను ప్రారంభించను న్నారు. అక్కడ పలు పారిశ్రామిక యూనిట్లకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కొప్పర్తి నుంచి కడప చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు సీఎం జగన్ తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు.

## రూ.2వేల నోట్ల మార్పిడి ఘటన.. లోతుగా దర్యాప్తు చేస్తున్నాం: సీపీ




విశాఖపట్నం: విశాఖలో రూ.2వేల నోట్ల మార్పిడి ముఠా వద్ద డబ్బు కాజేసిన ఏఆర్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత సహా మరో ఇద్దరు హోం గార్డులను పోలీసులు అరెస్టు చేశారు.కేసు వివరాలను సీపీ త్రివిక్రమవర్మ మీడియాకు వెల్లడించారు. "విశ్రాంత నావెల్ అధికారులు కొల్లి శ్రీను, శ్రీధర్ తమ వద్దనున్న రూ.2 వేల నోట్లు మార్చుకునేందుకు సూరిబాబు అనే మధ్యవర్తిని ఆశ్రయించారు. రూ.90 లక్షల విలువైన రూ.500నోట్లు ఇస్తే.. రూ.కోటి విలువైన రూ.2000 నోట్లు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే, నగదు మార్పిడిలో ఇబ్బంది రాకుండా ఉండేందుకు సూరిబాబు.. ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత వద్ద హోం గార్డులుగా పని చేస్తున్న శ్యామ్ సుందర్, శ్రీనులను ఆశ్రయించారు" అని సీపీ తెలిపారు.ఆ తర్వాతే కథ అడ్డం తిరిగింది. హోంగార్డులు సూరిబాబునే బెదిరించి.. రూ.10 లక్షల ఒప్పందాన్ని రూ.20 లక్షలకు తీసుకెళ్లారు. ఆ మొత్తాన్ని స్వర్ణలత సహా అందరూ పంచుకున్నారు. విషయం తెలుసుకున్న కొల్లి శ్రీను, శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ''ఒప్పందం కుదిరాక, స్వర్ణలత డ్రైవర్లు శ్యామ్‌సుందర్, శ్రీను కలిసి సూరిని కొట్టారు. టాస్క్‌ఫోర్స్‌కు చెబితే మొత్తం సొమ్ము పోతుందని బెదిరించారు. కమీషన్ ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జూలై 9న బీసీల సమస్యలపై బీఎస్పీ రౌండ్ టేబుల్ సమావేశం

ఎమ్మిగనూరు టౌన్ జూలై 7 విభారె న్యూస్:-బీసీల సమస్యలపై చర్చించేందుకు బహుజన సమాజ్వాది పార్టీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జూలై 9న విజయవాడ మారుతి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటైనట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మ పూలే, చత్రపతి సాహు మహారాజ్ నారాయణ గురు, పెరియార్ రామస్వామి, వంటి మహామహులు బీసీల అభ్యున్నతికి ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం పటిష్టంగా అమలు చేస్తేనే బీసీలు ఉన్నతంగా ఎదుగుతారని యూపీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కాన్సీరామ్ ఆనాడే తెలిపారనీ అన్నారు.కాన్సిరాం 48 రోజుల ధర్నాతో దిగివచ్చిన నాటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మండల కమిషన్ అమలుకు సిద్ధమైందని దాన్ని అడ్డుకునేందుకు నాడు బిజెపి ప్రభుత్వం కమాండల్ ఉద్యమాన్ని చేపట్టిందన్నారు.ఇదే అదునుగా కాంగ్రెస్ పార్టీ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కూలదోసిందని గుర్తు చేశారు.బీసీలను ఐక్యం చేసి రాజ్యాధికారం సాధించే వరకు బిఎస్పీ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు .విజయవాడలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ సంఘులు, కుల సంఘాలు, ఉద్యోగ, మేధావి వర్గాలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## అవినీతికి కాంగ్రెస్ హామీ.. దానిపై చర్యలకు మోదీ హామీ!



రాయ్‌పుర్: అవినీతి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని, అది లేకుండా ఆ పార్టీ జీవించలేదని ప్రధాని మోదీ ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ పర్యటనలో భాగంగా రాయ్‌పుర్ లో రూ.7,600 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏటీఎంలా వాడుకుంటోందని ఆరోపిం చారు. కుంభకోణాలతో నిండిపోయిన కాంగ్రెస్ పార్టీ పాలనకు రాబోయే ఎన్నికల్లో ఉద్వాసన పలికేందుకు రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారని ప్రధాని మోదీ అన్నారు."రాబోయే 25 ఏళ్లు ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి ఎంతో కీలకం. కానీ, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రూపంలో పెద్ద గోడ ఉంది. రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించి, రాష్ట్ర సంపదను దోచుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. ఛత్తీస్‌గఢ్‌ను ఏటీఎంలా వాడుకుంటూ.. ప్రతి విభాగంలోనూ అవినీతిని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. లిక్కర్ స్కామ్‌తో వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకుంది. అవినీతి పాలనకు కాంగ్రెస్ ప్రభుత్వం మారుపేరుగా మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ అవినీతికి హామీ ఇస్తే.. దానిపై చర్యలు తీసుకుంటానని నేను హామీ ఇస్తున్నాను. మోదీ ఎవ్వరికీ భయపడే వ్యక్తి కాదు. ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి కాంగ్రెస్ అడ్డుపడినా వెనక్కి తగ్గే ప్రసక్తేలేదు. కాంగ్రెస్ పార్టీ కంటే రెండు రెట్లు అధికంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తాం" అని ప్రధాని మోదీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల ఐక్యతపై కూడా ప్రధాని మోదీ విమర్శలు చేశారు. అవినీతికి పాల్పడిన అన్ని పార్టీలు దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఒకప్పుడు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న పార్టీలు ఇప్పుడు ఒక్కటయ్యేందుకు కారణాలు వెతుక్కుంటు న్నాయని విమర్శించారు. 2019లో రెండో విడత ప్రధానిగా ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ తొలిసారిగా ఛత్తీస్‌గఢ్‌లో పర్యటిం చారు. ఈ ఏడాది చివర్లో ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. దాంతోపాటు పలు కార్యక్రమాలను శంకుస్థాపన చేశారు.

## పచ్చిమిర్చి టమోటో ధరలను మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలి -సిపిఐ



కర్నూలు, జులై 7విభారె న్యూస్ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈరోజు 11 గంటలకి సి క్యాంపు సెంటర్లో ఉన్న రైతు బజార్ ముందర మిర్చి ధర టమోటా ధరలు అదుపు చేయాలని ధర్నా చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ గత 20 రోజులుగా కర్నూలు నగరంలోని పేద ప్రజలు టమోటా మిర్చి కొనడానికి భయపడతా ఉన్నారు వీటిని అదుపు చేయాల్సినటువంటి జిల్లా అధికారులు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎవరు కూడా నోరు మెదపకపోవడం చాలా అరుణమని ప్రభుత్వం సబ్సిడీ కింద ఇస్తున్నటువంటి టమోటాలను రైతు బజార్లలో ఒకటి రెండు చోట్ల కేంద్రాలు పెట్టి అది కూడా కొంతమందికి మాత్రమే పంపిణీ చేసి స్టాక్ అయిపోయిందని కొనుగోలు కేంద్రాన్ని మూసేస్తున్నారు కలెక్టర్ తక్షణమే స్పందించి పచ్చిమిర్చి టమోటాలను ధరలను అదుపు చేసి ప్రతి పేదోడికి సబ్సిడీ కింద ఒక్క ఆధార్ కార్డు కి రెండు కిలోలు టమోటాలు ఒక కిలో పచ్చిమిర్చి ఇవ్వాలని అది కూడా ఉదయం గంటల నుండి రాత్రి 8 గంటల దాకా కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని వారు కలెక్టర్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ అధికారం లో ఆందోళన చేపడుతామని ప్రజలకి ఇప్పటికే పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలు కొనుగోలు చేయలేదు వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు వాటికి తోడు రోజురోజుకు పెరిగిపోతున్న కూరగాయల ధరలు చూస్తుంటే కొనడానికి భయపడుతున్నారనిపెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను కూరగాయల ధరలను అదుపు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాండ్ చేశారు గతంలో రైతులు పండించిన టమోటా గాని ఉల్లిగడ్డ పచ్చిమిర్చి రోడ్లపై పారబోసి తగలబెట్టి నిరసన తెలియజేసిన దాఖలాలు అనేక ఆనాడు రైతులతో కొనుగోలు చేసి కోల్డ్ స్టోరేజ్ లో టమోటో నిలువలు ఉంచడం ద్వారా ఇలాంటి సందర్భాల్లో వాటిని ప్రభుత్వం ప్రజలకు సరఫరా చేయొచ్చని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నగర సహకార దర్శి బి శ్రీనివాస్ రావు నగర పార్టీ కార్యవర్గ సభ్యులు బిసన్న నాగరాజు అన్వర్ సోమన్న నల్లన్న ప్రజా సంఘాల నాయకులుశరత్ బాబయ్య రామచంద్ర కే జి ఎఫ్ రామాంజనేయులు గిడ్డ రెడ్డి..మరికొంతమంది ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇండ్లపట్టాల పంపిణీ



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7 విభారె న్యూస్ :- మండలంలోని బత్తలూరు మజార గ్రామమైన నందిం పల్లె గ్రామంలో ఎమ్మెల్యే గంగుల నాని అర్హులైన 26 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నాని శుక్రవారం గ్రామంలోకి చేరుకోగానే గ్రామ నాయకులు ఎదురెళ్లి ఆయనకు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ ప్రజలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, గ్రామ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శనివారం 08-07-2023

## రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు

2023 ఎండింగ్‌లో అయిదు (తెలంగాణ, మిజోరం, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్), వచ్చే సంవత్సరం లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు (సిక్కిం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా,అరుణాచల్‌ప్రదేశ్), 2024 చివరిలో మరో మూడు (హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్) రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి వుంది. అంటే ఏడాది వ్యవధి (నవంబర్ 2023-నవంబర్ 2024 మధ్య) మొత్తం 12 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. కేంద్రం ఒకవైపు జమిలి ఎన్నికల ఆలోచన చేస్తోంది. వీటిలో ఏడు రాష్ట్రాలు పెద్దవి, మిగిలిన అయిదు చిన్న రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో మెరుగైన ఎంపీ సీట్లు సాధించడం బీజేపీకి అత్యంత అవసరంరాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ యాత్రకు వెళ్ళిన నేపథ్యంలో ఏపీలో అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు రావచ్చుని, తెలంగాణ సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగవచ్చున్న ఊహాగానాలు సడన్‌గా మొదలయ్యాయి. ఒకరోజు పర్యటనకు ఢిల్లీ వెళ్ళిన సీఎం వైఎస్ జగన్.. ముందుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిశారు. ఆ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో గంటకు పైగా భేటీ అయ్యారు. ఆ తర్వాత కాసేపు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా సమావేశమయ్యారు. అయితే, మోదీని కలిసి బయటికి వచ్చిన కాసేపటికే ఏపీలో ముందస్తు ఎన్నికలు జరిపించాల్సిందిగా నరేంద్ర మోదీని ఏపీ సీఎం కోరారంటూ జాతీయ మీడియాలో ఓ లీకేజీ వచ్చింది. దీన్ని ఓ జర్నలిస్టు ట్వీట్ చేయడంతో హడావిడి మొదలైంది. ట్వీట్ ఆధారంగా తెలుగు న్యూస్ ఛానల్స్ బ్రేకింగ్ న్యూస్ ప్రారంభించాయి. అయితే కాసేపటికే ఏపీలో ముందస్తు యోచన లేదంటూ జగన్ వెంటే ఢిల్లీ పర్యటనలో వున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మీడియా ప్రతినిధులకు కాల్ చేసి మరీ చెప్పారు. మరి ఏ నిప్పు లేకుండానే ఈ పొగ బయటికి వచ్చిందా ? అసెంబ్లీని ముందుగానే రద్దు చేసి, అయిదు రాష్ట్రాల ఎన్నికలతోపాటు ఎన్నికలకు వెళ్ళాలని ఏపీ సీఎం జగన్ మదిలో వుందా? లేదా ? లేకుండానే ఈ లీకేజీ ఎలా వచ్చింది? ఈ అంశాలు కాసేపు గందరగోళం కలిగించాయి. ఎందుకంటే అధినేతల అంతరంగాన్ని వారు తమ దగ్గరి వారితో మీడియాకు లీకు చేయిస్తేనేగానీ నిజం వెలుగులోకి రాదు.నిజానికి ఏపీలో ముందస్తు వుండొచ్చన్న ఊహాగానాలు రావడం ఇదే మొదటి సారి కాదు. గత ఆరు నెలలుగా ఈ మేరకు ఏదో ఒక పత్రిక కథనాలు రాస్తూనే వుంది. అయితే తాజాగా జగన్, మోదీ భేటీ తర్వాత ఈ మేరకు లీకేజీ రావడం యాధృచ్ఛికమైతే కాదు. ఎందుకంటే జాతీయ స్థాయిలో బీజేపీ వ్యూహ రచన కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత మారింది. ఇటీవల విపక్షాలు కొత్తగా కూటమి కట్టేందుకు పాట్నాలో భేటీ నిర్వహించడం, దానికి 17 పార్టీలు హాజరు కావడం, మలి విడత సమాలోచనలు బెంగళూరు సిటీలో జులై 17, 18 తేదీలలో జరపనున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పంథా మార్చిందనే చెప్పాలి. కొత్త ఆలోచనలు అమలు చేయడం ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో వున్న పార్టీలతో కూడా బీజేపీ వ్యవహార శైలిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. మే నెల కంటే ముందు తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం పతాక స్థాయిలో వుండింది. కానీ గత రెండు నెలలుగా ఈ రెండు పార్టీల మధ్య మాటల మంటలు గతంలోలాగా లేవు. అధికార బీఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. అడపాదడపా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టీ.సర్కార్‌లో నెంబర్ టూ కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్ రావు.. కాంగ్రెస్ పార్టీని దుయ్యబడుతున్నారు. అటు ఏపీలో టీడీపీ, జనసేన పార్టీలతో బీజేపీ ఫ్రెండ్షిప్ ఖాయమన్న ప్రచారం కూడా సడన్‌గా ఆగిపోయింది. వైసీపీకే అక్కడ బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో అధికార పార్టీల పట్ల కేంద్రంలో అధికారంలో వుంటూ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్న భారతీయ జనతా పార్టీ వైఖరి మెతకగా మారడం కచ్చితంగా యాదృచ్ఛికమైతే కాదు. దీని వెనుక సుదీర్ఘ వ్యూహం వుండొచ్చని రాజకీయ విశ్లేషకులు టీవీ డిబేట్లలో అభిప్రాయపడుతుండడం బీజేపీ వైఖరిని లోతుగా విశ్లేషించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది.. ఈక్రమంలో 2024 ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన లోక్‌సభ ఎన్నికలను కాస్త ముందుకు అంటే రెండు, మూడు నెలల ముందుకు జరిపితే.. దానికి కేంద్ర ఎన్నికల సంఘం కూడా సానుకూలంగా స్పందిస్తే.. 9 రాష్ట్రాల అసెంబ్లీలతోపాటు లోక్‌సభ ఎన్నికలకు వెళ్ళే అవకాశం వుంటుంది. 2024 ఎండింగ్‌లో ఎన్నికలు జరగాల్సిన మూడు రాష్ట్రాలలో మహారాష్ట్ర, హర్యానాల్లోను బీజేపీ ప్రభుత్వాలే వున్నాయి. సో.. బీజేపీ జాతీయ నాయకత్వం గనక జమిలి ఎన్నికలను ప్లాన్ చేస్తే ఆ రెండు రాష్ట్రాలు కూడా అసెంబ్లీలను రద్దు చేసి.. 2024 జనవరి, ఫిబ్రవరిలలో ఎన్నికలకు రెడీ అవ్వొచ్చు. ఇక బీజేపీతో వైరమున్న జార్ఖండ్ ముక్తి మోర్చా ఆ రాష్ట్రంలో ముందస్తుకు ఏ మేరకు సహకరిస్తుందో ఇప్పుడే చెప్పలేం. కానీ 11 రాష్ట్రాలు ముందుకొచ్చినపుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ కూడా ముందుకు వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఈ లెక్కన మినీ జమిలి ఎన్నికల వ్యూహంలో భాగంగా బీజేపీ హైకమాండ్ వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు కూడా భావించవచ్చు. దేశవ్యాప్తంగా సడన్‌గా జమిలి ఎన్నికలను ప్లాన్ చేస్తే ఆ ప్రయోగం వికటించే అవకాశాలు వున్నాయి. దాంతో కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం కూడా అంత ఈజీ కాదు. ఈక్రమంలోనే మినీ జమిలి ఎన్నికలను 2024 జనవరి, ఫిబ్రవరిలో వచ్చేరకంగా ప్రధాని మోదీ, అమిత్ షా ప్లాన్ చేస్తున్నారేమో అనిపిస్తోంది. ఏపీ ముందస్తుపై వచ్చిన లీకేజీ కూడా వైసీపీ నుంచి వస్తే ఆ వెంటనే దానికి ఖండించే వారు కాదు. ఆ లీకేజీ బీజేపీ వైపు నుంచి వచ్చిందా అన్న అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. మినీ జమిలి ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీతో నేరుగా తలపడే రాష్ట్రాలలో ఒకరకమైన వ్యూహం, థర్డ్ పార్టీతో తలపడే రాష్ట్రాలలో ఇంకోరకం వ్యూహాన్ని కమలనాథులు అవలంభించే సంకేతాలున్నాయి. అందులో భాగంగానే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పట్ల, ఏపీలో వైఎస్సార్సీపీ పట్ల బీజేపీ వైఖరి మారి వుండొచ్చు. ఇక్కడ ఇంకో అంశాన్ని కూడా చెప్పుకోవాలి. మహారాష్ట్ర తరహా పాలిటిక్స్ బీహార్‌లోను మొదలైన సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఆ రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడవచ్చు. దానిని సాకుగా చూపి అక్కడ కూడా అసెంబ్లీ రద్దు చేసి, ఎన్నికల దిశగా అడుగులు పడొచ్చు. అపుడు మినీ జమిలిలో 13వ రాష్ట్రంగా బీహార్ కూడా చేరుతుంది.

## వక్ఫ్ భూములను పరిరక్షణకు కృషి చేయాలి

### ఎమ్మెల్సీ ఎన్.ఎమ్.డి ఫరూక్ కు ముస్లిం జేఏసీ వినతి



నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్ :-నంద్యాల పట్టణంలో వేల కోట్లు విలువ చేసే వక్ఫ్ భూములు అన్యాక్రాంతమైన విషయం అందరికి తెలిసిందే వక్ఫ భూముల్లో నిర్మించిన ఆశ్రమ కట్టడాలను తొలగించి కంచె ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్సీ ఎన్.ఎమ్.డి ఫరూక్ కు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ కు జేఏసీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం సామాజిక వర్గం కోసం తను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఐక్యమత్యంతో పోరాడి వక్ఫ భూములను కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ అత్తవుల్లా ఖాన్. కో కన్వీనర్ గన్ని కరీం. ఇద్రిస్.అబ్దుల్లా.మస్తాన్ ఖాన్.సుహైల్ రానా. మహబూబ్ బాషా. కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న మారణకాండను వ్యతిరేకించండి

### దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు




నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్ :-దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయం స్వామిరెడ్డి భవన్ లో కే. ప్రభాకర్ అధ్యక్షతన జనరల్ భాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దళితులపై, పిల్లలపై అత్యాచారాలను అరికట్టాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని, ఏకంగా దళితులకు రావలసిన సబ్ ప్లాన్ నిధులను మిగతా అవసరాలకు వాడుకుంటూ దళితులకు మొండి చేయి చూపడం జరిగిందన్నారు. నేటికీ కొన్ని మారుమూల ప్రాంతాల్లో దళితులను గుడి ప్రదేశాన్ని అగ్రకులాల వాళ్లు నిషేధించడం కొనసాగుతుందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వము ఏమాత్రం అమలు పరచడం లేదన్నారు. ఈ సమస్యల పైన నంద్యాల జిల్లా పోరాట సమితి ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, కార్యదర్శి మహేష్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటారాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారాయుడు, డోన్ పట్టణ కార్యదర్శి నారాయణ, గోస్పాడు మండల సహాయ కార్యదర్శులు జిలాని, గోకారీలతో పాటు 100 మంది దళితులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ కామన్ సివిల్ కోడ్ ను వ్యతిరేకిస్తూ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

కర్నూలు, జులై 7విభారె న్యూస్ : ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో యూనిఫాం కామన్ సివిల్ కోడ్ ను, వ్యతిరేకిస్తూ, సంతకాల సేకరణ ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆవాజ్ కమిటీ నగర అధ్యక్షులు ఎక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది భారతదేశంలో సమ సమాజం రా లేదని ,లింగ వివక్ష జాతి వివక్ష ,ఆర్థిక సామాజిక తదితర తారతమ్య భేదాలు, ఉన్నాయని ఈ యూనిఫామ్ కామన్ సివిల్ కోడ్ ఇప్పుడున్న పరిస్థితులలో భారత దేశానికి అవసరం లేదని ఆ ఆవాజ్ నగర కమిటీ కార్యదర్శి మొహమ్మద్ షరీఫ్ వివరించారు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఈ యొక్క యూనిఫాం సివిల్ కోడ్ అవసరంలేదని కర్నూల్ నగరంలోని ప్రజలందరూ దీన్ని తిరస్కరిస్తూ అర్జీలను ఇచ్చారని ఆయన వివరించారు భారతదేశంలో కేవలం రాజకీయ లబ్ధి కోసం బిజెపి ఆడుతున్న నాటకం తప్ప మరొకటి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు 2014 నుండి ఇప్పటివరకు కుల మత ప్రాంతీయ తగాదాలు వైశాల్యాలు పెంచి ప్రజల మధ్య అనైక్యతను తెచ్చి హిందూ ముస్లిం హిందూ క్రిస్టియన్ లా మధ్య తగాదా పెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తుందని ఆయన తెలియజేశారు 2024 లో ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజల మధ్య ఏదో ఒక చిచ్చు లేపి ప్రజలను గందర గోళం సృష్టించి ఓట్లు దండుకోవాలని చూస్తున్నందునని ఇటువంటి దుష్ట చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని వారు వివరించారు మూడు ప్రాంతాలలో సంతకాల సేకరణ ఆవాజ్ కమిటీగా నిర్వహించారని ప్రజల స్పందన వచ్చిందని ఆయన చెప్పారు అనంతరం షేక్ అబ్దుల్ నయీమ్ షేక్ అబ్దుల్ నాసిర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఏదైతే అవసరమో అది చేయకుండా కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా ఏ చట్టాలు తీసుకురావాలి ఎట్లా బడా పారిశ్రామిక వ్యక్తులకు ఎలా ఉడిగం చేయాలని చెప్పే ఆలోచన తప్ప మరొకటి లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఆయన చట్టాలను చేయకుండా ప్రజలకు వ్యతిరేకంగా కార్మికులకు వ్యతిరేకంగా రైతులకు వ్యతిరేకంగా ఈ యొక్క ప్రభుత్వం చట్టా వ్యతిరేక బిల్లులు తెస్తా ఉందని మంద బలం ఉందని తమ యొక్క స్వార్థ ప్రయోజనాల బిల్లులను ఒంటెద్దు పోకడలతో పాస్ చేయించుకుంటుందని వారు నిప్పులు చేరిగారు మొదటి సంతకాల సేకరణ కార్యక్రమం జామియా మసీదు మర్కాజ్ ఎదురుగా జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా ఇంతియాజ్ గని ఖాన్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు ఈ సంతకాల సేకరణ రెండవది జమ్మి చెట్టు దగ్గర జరిగిన దాంట్లో అబ్దుల్ రెహమాన్ గౌస్ బాషా కాజా బాషా ఇమామ్ తదితరులు పాల్గొన్నారు మూడవ సంతకాల సేకరణ కార్యక్రమం మాసూమ్ భాష దర్గా ఎదురుగా జరిగిన కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఇస్మాయిల్ నూర్ అహ్మద్ ముసమియా ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆషాఢ మాస శుక్రవారమును పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ.



ఎమ్మిగనూరు జులై 7 విభారె న్యూస్.ఆషాడ మాసం శుక్రవారం ను పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి వాసవి పూజా సమితి మహిళలు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరూ కలిసి స్థానిక మెయిన్ బజార్లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయానికి మేళతాళాలతో ఒడిబియ్యం, సారే తీసుకువెళ్లి శ్రీ సుంకులమ్మ అవ్వకు సమర్పించారు. అక్కడ పూజ అనంతరం మహిళలందరూ లలితా సహస్రనామాన్ని పఠించి వివిధ పూజలను నిర్వహించారు. పూజ అనంతరం మహా మంగళహారతిని ఆలయ పూజారి నాగరాజు నిర్వహించారు. పూజ అనంతరం తీర్థ ప్రసాద వితరణను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం అంతయు జయప్రదం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ శ్రీ వాసవి మాత ఆశీస్సులు మనపై ఎల్లవేళలా కలిగి ఉండాలని వారు మనసారా కోరారు.

## పాణ్యం మండలం లో ఆహార భద్రత పై తనిఖీలు



నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్ :-. నంద్యాల జిల్లా పాణ్యం మండలం నెరవాడ గ్రామం లోని మహాత్మ జ్యోతి బా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల(బాలికల)ను ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదిని పరిశీలించి విద్యార్థినులతో పోర్టిఫైడ్ రైస్ యొక్క ఉపయోగం మరియు మెనూ ప్రకారం ఆహారం అందుతుందా లేదా అని ఆహార విషయంలో సమస్యల పై విద్యార్థినులతో మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి. ఆంధ్ర ప్రదేశ్ ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి శుక్రవారం పాణ్యం మండలం లో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు . నెరవాడ గ్రామంలోని గురుకులం ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. మరియు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదిని పరిశీలించారు. విద్యార్థినులతో పౌష్టికాహార సంబంధిత అంశాలపై చర్చించారు. ఇందిరా నగర్ లో ఉన్న అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. మరియు చెంచు కాలనీలో ఆరవ చౌక దుకాణాన్ని తనిఖీ చేశారు. సుగాలిమెట్ట లో ఉన్న కస్తూరిబా స్కూల్ ను తనిఖీ చేశారు. తమ్మరాజు పల్లె మండల ప్రజా పరిషత్తు పాఠశాలను తనిఖీ చేశారు.

## స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే ప్రభుత్వ పతనం తప్పదు

### - సిపిఐ, సిపిఐఎంఎల్

ఎమ్మిగనూరు టౌన్ జులై 7 విభారె న్యూస్:-రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం చిత్తుగా ఓడిపోతుందని సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, భాస్కర్ గౌడ్, పంపన్న గౌడ్, ప్రసాదు, ఏసోబు పేర్కొన్నారు.రాష్ట్రంలో రాజన్న పాలను తెస్తానని గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన తెచ్చారన్నారు.శుక్రవారం స్థానిక సోమప్ప సర్కిల్ వద్ద మెడలో ఉరితాడు వేసుకొని వినూత్న నిరసనలు తెలిపారు. 2014 నుండి 2019 వరకు విద్యుత్ లోటు బకాయిలంటూ రూ 2900 కోట్లను 36 నెలలకు విభజించి ఇప్పటివరకు 25 నెలలు వసూలు చేశారన్నారు.ఇంకా 11 నెలలు బకాయి వసూలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.స్మార్ట్ మీటర్ల రూపంలో రూ 3083 కోట్లు రైతులపై భారం ఉంచుతున్నాడని విమర్శించారు.రైతులపై భారం మోపుతూ పోతే వైసీపీ ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.



# ఆ జపాన్ విమానాల్లో లగేజీ సమస్యకు చెక్.. విదేశీయులకు అద్దె దుస్తులు!



జపాన్ ,విదేశీ విహార యాత్రలు చేసే వారంతా ఎక్కువగా హోటళ్లలో బస చేస్తుంటారు. అయితే.. ఎక్కడికెళ్లినా వారు దుస్తుల లగేజీ మోసుకెళ్లాల్సిందే. అందుకే 'జపాన్ ఎయిర్ లైన్స్'(జేఏఎల్) ఓ పథకాన్ని ప్రవేశపెట్టింది.తమ విమానాల్లో ప్రయాణించి జపాన్ (ఏజీజూజీని) చేరుకున్న విదేశీ పర్యాటకులకు దుస్తులు అద్దెకిస్తామని ఆ సంస్థ ప్రకటించింది. ఆ విశేషాలు తెలుసుకోండి.ఈ నెల 5న జపాన్ ఎయిర్ లైన్స్ 'ఎనీ వేర్.. ఎనీ వేర్' పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. దాని ప్రకారం జపాన్ చూడాలనుకునే పర్యాటకులు ఎవరైనా సరే రెండు వారాలకు సరిపడా దుస్తులను నెల రోజులు ముందే అద్దెకు తీసుకోవచ్చు. తాము ఆ దేశానికి.. ఏ పని మీద వస్తున్నామో చెబితే నప్పే దుస్తులను నిర్వాహకులు సూచిస్తారు. జపాన్‌లో ఇల్లు లేదా హోటల్ ఎక్కడ బస చేస్తే అక్కడికే ఎంపిక చేసుకున్న దుస్తులను డెలివరీ చేస్తారు. భారత కరెన్సీలో రూ.2300 నుంచి ఈ ప్యాకేజీలు ప్రారంభవుతాయి. మహిళలు ఎవరైనా బిజినెస్ ట్రిప్ కోసం వెళ్తే రూ.2900 ప్యాకేజీలోనే కావాల్సిన వస్త్రాలు అందజేయనున్నారు.ఈ సౌకర్యాన్ని అందించేందుకు జపాన్ ఎయిర్‌లైన్స్ సుమిటోమో అనే సంస్థతో చేతులు కలిపింది. బుకింగ్, లాండ్రీ, సేకరణ, డెలివరీ బాధ్యతలన్నీ ఆ కంపెనీయే చూసుకుంటుంది. అయితే ఈ దుస్తులన్నీ ఎవరో ఒకరు వాడినవి అయ్యుంటాయి. ఒక వేళ వినియోగదారులు వాటికి నష్టం కలిగిస్తే అందుకు అదనపు రుసుం చెల్లించాల్సి ఉంటుంది.తమ విమానాల నుంచి వెలువడే కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించే ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకొచ్చామని జపాన్ ఎయిర్ లైన్స్ ప్రకటించింది. ప్రయాణికుల లగేజీ బరువు తగ్గడం వల్ల ఇంధన వినియోగం కూడా తగ్గనుంది. ఈ పథకం ఎంత వరకు విజయవంతం అవుతుందో ఏడాది పాటు పరిశీలిస్తామని వైమానిక సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు.వాతావరణ సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో విమానయాన సంస్థలు విడుదల చేసే ఉద్గారాల గురించి అనేక సదస్సుల్లో చర్చలు జరుగుతున్నాయి. నిజానికి విమానయాన రంగం 2 శాతం కార్బన్ డై ఆక్సైడ్ మాత్రమే విడుదల చేస్తోంది. ఇతర ఉద్గారాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే భూగోళం వేడికి విమానయాన సంస్థలు 5 శాతం కారణమవుతున్నాయని ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. అందుకే జపాన్ ఎయిర్ లైన్స్ ఈ సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది.కొవిడ్ మహమ్మారి కథ ముగియడంతో ఇటీవల జపాన్‌ను సందర్శించే విదేశీయుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మే నెలలో 19 లక్షల మంది ఆ దేశాన్ని సందర్శించారు. గతేడాది మేతో పోలిస్తే ఈ సంఖ్య 1200 శాతం అధికం. అందుకే 2024 ఆగస్టు వరకు ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. అప్పటి వరకు ప్రయాణికుల లగేజీ ఎంత తగ్గింది? ఇంధన వినియోగంలో మార్పులు వచ్చాయా? కర్బన ఉద్గారాల నియంత్రణ జరిగిందా? ఇటువంటి అంశాల డేటాను సేకరించనున్నారు. జపాన్ ఎయిర్ లైన్స్ అంచనా ప్రకారం 10 కేజీల ప్రయాణికుల సామగ్రి తగ్గిస్తే 7.5 కేజీల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను తగ్గించినట్లవుతుందట. అది 78 రోజులపాటు.. రోజూ 10 నిమిషాల పాటు హెయిర్ డ్రయర్ వినియోగిస్తే వెలువడే ఉద్గారాలకు సమానం.జపాన్ ఎయిర్ లైన్స్ చేస్తున్న ఈ సరికొత్త ప్రయోగం సఫలమవుతుందా? లేక విఫలమవుతుందా అనే విషయం తేలాలంటే ఏడాది ఆగాల్సిందే. అయితే ఈ పథకాన్ని చాలా మంది విమర్శిస్తున్నారు. దుస్తులను అద్దెకివ్వడం వల్ల పర్యావరణానికి ఎలాంటి మేలు జరగదని వారు పెదవి విరుస్తున్నారు. ఈ ప్రక్రియ లాండ్రీ, ప్యాకేజింగ్ వంటి చర్యలతో ముడిపడి ఉందని అంటున్నారు. అందువల్ల జల కాలుష్యం, ప్లాస్టిక్, డిటర్జెంట్‌ల వాడకం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ఒక్కో వ్యక్తికి దుస్తులను డెలివరీ చేయడం కోసం వినియోగించే రోడ్డు రవాణా వ్యవస్థ కూడా కాలుష్యానికి కారణమవుతుందని చెబుతున్నారు. అయితే ఈ నూతన పథకం వల్ల విమానయాన సంస్థ లగేజీ బరువు కోసం ఖర్చు చేసే ఇంధనాన్ని ఆదా చేసుకోనుంది.

# గ్రీన్‌కార్డుల దరఖాస్తుదారుల్లో కొత్త ఆశలు రేపేలా.. అమెరికా సిఫార్సులు




అమెరికా : ఎన్నో ఏళ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురు చూస్తున్న ఇండో-అమెరికన్లలో ఆశలు రేపే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కుటుంబ సభ్యులు, ఉద్యోగాల కేటగిరిలో 1992 నుంచి నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డులను స్వాధీనం చేసుకోవాలని.ఆసియా అమెరికన్లు, హవాయిన్లు, పసిఫిక్ ద్వీపాలపై అమెరికా(జూం) అధ్యక్షుడు జో బైడెన్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్న అజయ్ భుటోరియా సూచించారు. ఫలితంగా 1992-2022 వరకు జారీ చేసిన 2,30,000 ఉపాధి ఆధారిత గ్రీన్ కార్డులను స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతోపాటు ఏటా ఈ కేటగిరిలో జారీ చేసే 1,40,000 లక్షల కార్డులతో పాటు.. స్వాధీనం చేసుకొన్న వాటిల్లో కొన్నింటిని ప్రాసెస్ చేస్తారు. "నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డుల స్వాధీనం భవిష్యత్తులో ఈ కార్డుల వృథాను తగ్గిస్తుంది" అని అజయ్ పేర్కొన్నారు. గ్రీన్‌కార్డు దరఖాస్తుల్లో ప్రాసెసింగ్ జాప్యాన్ని పరిష్కరిస్తుందన్నారు. దీంతోపాటు ఎన్నో ఏళ్లుగా గ్రీన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నవారికి ఉపశమనం లభిస్తుందన్నారు.ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కుటుంబాలు, ఉద్యోగాల కోసం ఏటా కొన్ని ఇమ్మిగ్రెంట్ వీసాలు జారీ చేయడానికి కాంగ్రెస్ అనుమతులు జారీ చేసింది. కానీ, బ్యూరోక్రసీ జాప్యం కారణంగా వీటిల్లో కొన్ని అందుబాటులో ఉన్న గ్రీన్‌కార్డులను ఉపయోగించుకోలేకపోతున్నాయి. ఫలితంగా అవి నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డుల జాబితాలో చేరుతున్నాయని అజయ్ వివరించారు. దీనికి ఆయన రెండు పరిష్కారాలను సూచించారు. 1992-22 వరకు నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డులను.. వార్షిక కోటా కార్డులతోపాటు ప్రాసెస్ చేయడం వీటిల్లో ఒకటి.ఇక రెండో పరిష్కార మార్గంగా.. స్టేట్ డిపార్ట్‌మెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీతో కలిసి పనిచేసి కొత్త పాలసీని అమల్లోకి తీసుకురావాలి. దీని ప్రకారం ఏటా మంజూరయ్యే వార్షిక కోటా గ్రీన్ కార్డులను.. సదరు ఏజెన్సీలు తక్షణమే పేపర్ వర్క్ పూర్తిచేయకపోయినా.. అర్హులైన వలసదారులకు అందుబాటులో ఉంచాలి.దేశంలో గ్రీన్‌కార్డులు నిరుపయోగంగా ఉండటం వల్ల వ్యక్తులు, కుటుంబాలు, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాలను దృష్టిలో పెట్టుకొని ఈ సూచనలు చేసినట్లు అజయ్ వెల్లడించారు. గ్రీన్‌కార్డుల లభ్యత తక్కువగా ఉండటం వల్ల హెచ్1బీ వీసా(ఊ-1ః లతిబజీబ)లపై వచ్చే తాత్కాలిక ఉద్యోగుల సంఖ్య తగ్గడంతో ఆర్థిక వ్యవస్థకు వారి తోడ్పాటు పరిమితం కావడం, తాత్కాలిక ఉద్యోగుల పిల్లలకు 21 ఏళ్లు దాటంగానే ఇమ్మిగ్రేషన్ హోదా కోల్పోయే పరిస్థితి ఏర్పడటం వంటివి చోటు చేసుకొంటున్నాయన్నారు. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్ వద్ద నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌కార్డులను స్వాధీనం చేసుకోవాలని 117వ కాంగ్రెస్ చేసిన ప్రతిపాదనకు అనుగుణంగానే తన సిఫార్సులు ఉన్నాయని పేర్కొన్నారు.

# ఫలక్‌నుమా ప్రమాదం.. రెండు రైళ్లు రద్దు.. 4 దారి మళ్లింపు



హైదరాబాద్: యాదాద్రి భువనగిరి జిల్లా పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్య ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం కారణంగా రెండు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే వెల్లడించింది.సికింద్రాబాద్- రేపల్లె, సికింద్రాబాద్-మన్మాడ్ రైళ్లను రద్దు చేసినట్లు పేర్కొంది. మరో నాలుగు రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపింది. మరోవైపు ఇటీవల రైల్వేకు బెదిరింపు లేఖ రాసిన అనుమానితుడిని పోలీసులు అరెస్టు చేశారు. బీహెచ్‌ఈఎల్‌కు చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి గోపాలపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.రైలు ప్రమాద కారణాలపై విచారణకు ఆదేశించినట్లు దక్షిణ మధ్య రైల్వే జీఎం ఏకే జైన్ తెలిపారు. ప్రయాణికులను సికింద్రాబాద్ తరలిస్తున్నామన్నారు. ట్రాక్ పునరుద్ధరణ చర్యలు ముమ్మరం చేసినట్లు చెప్పారు. సహాయక చర్యల్లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం పాల్గొంటున్నట్లు వెల్లడించారు.

# పట్టాలపై రాళ్లతో నింపిన డ్రమ్ము.. సికింద్రాబాద్‌కు వచ్చే రైలుకు తప్పిన ముప్పు




ఔరంగాబాద్: ముంబయి - సికింద్రాబాద్ దేవగిరి ఎక్స్‌ప్రెస్ రైలుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పట్టాలపై రాళ్లతో నింపిన డ్రమ్మును గుర్తించిన డ్రైవర్ వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేసి రైలును ఆపారు.దీంతో ప్రమాదం తప్పింది. మహారాష్ట్రలోని జల్నా జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.ముంబయి నుంచి సికింద్రాబాద్ బయల్దేరిన ఈ రైలు శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో సతోనా - ఉస్మాన్‌పూర్ స్టేషన్ల మధ్య ప్రయాణిస్తుండగా పట్టాలపై ఏదో వస్తువు ఉండటాన్ని లోకోపైలట్ గుర్తించారు. అప్రమత్తమైన పైలట్ రైలును ఆపి కిందకు దిగి చూడగా.. ట్రాక్ మధ్యలో రాళ్లలో నిండిన డ్రమ్ము (ఆతీబీఎ) కన్పించింది. దీంతో లోకోపైలట్ వెంటనే రైల్వే భద్రతా సిబ్బంది (ఆర్‌పీఎఫ్)కి సమాచారమిచ్చారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని డ్రమ్మును తొలగించారు. ఆ తర్వాత రైలు తిరిగి సికింద్రాబాద్ బయల్దేరింది. ఈ ఘటనలో రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు.ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు.. పలు బోగీలు దగ్ధంకాగా.. ఈ ఉదయం హావ్‌డా నుంచి సికింద్రాబాద్ వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. మంటలను గుర్తించిన ప్రయాణికులు వెంటనే కిందకు దిగిపోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఈ ఘటనలో నాలుగు బోగీలు దగ్ధమయ్యాయి. ఇటీవల ఒడిశాలోని బాలాసోర్ వద్ద ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. మూడు రైళ్లు ఢీకొన్న ఆ దుర్ఘటనలో 280 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.


# భారత్ అడిగితే సాయానికి సిద్ధమే: అమెరికా దౌత్యవేత్త వ్యాఖ్యలు.. కాంగ్రెస్ ఆగ్రహం



దిల్లీ: జాతుల మధ్య వైరంతో ఈశాన్య రాష్ట్రం మణిపుర్(లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. పాఠశాలలు తిరిగి తెరిచిన మరుసటి రోజే ఓ పాఠశాల బయట గుర్తుతెలియని మహిళను అతిదారుణంగా కాల్చి చంపారు.ఈ తరహా ఘటనలపై భారత్‌లోని అమెరికా దౌత్యవేత్త ఎరిక్ గార్సెట్టి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. 'మణిపుర్‌లో ప్రస్తుతం జరుగుతోన్న ఆందోళనలు వ్యూహాత్మకమైనవని నేను అనుకోవడం లేదు. దీని వెనక మానవీయ కారణాలున్నాయని భావిస్తున్నాను. ఇలా హింసాత్మక ఘటనల్లో మహిళలు, చిన్నారులు మృతి చెందుతున్నప్పుడు.. వాటి గురించి స్పందించడానికి భారతీయుడినే కావాల్సిన అవసరం లేదు. మీరు కోరితే.. మేం అన్ని రకాలుగా సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఇది భారత్‌కు చెందిన అంశమని మాకు తెలుసు. మణిపుర్‌లో సాధ్యమైనంత త్వరగా శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాం' అని గార్సెట్టి అన్నారు.దీనిపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఘాటు స్పందన వచ్చింది. నాలుగు దశాబ్దాల ప్రజా జీవితంలో ఒక అమెరికా రాయబారి భారత అంతర్గత వ్యవహారాల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తానెప్పుడూ వినలేదని పార్టీ సీనియర్ నేత మనీశ్ తివారీ( అన్నారు. దశాబ్దాలుగా పంజాబ్, జమ్మూకశ్మీర్, ఈశాన్య ప్రాంతాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను నేర్పుతో ఎదుర్కొన్నామని, కానీ ప్రస్తుత స్పందన మాత్రం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు.రెండునెలలుగా జరుగుతోన్న మణిపుర్ ఘర్షణల్లో ఇప్పటివరకు 120 మందికి పైగా మృతి చెందారు. మూడువేల మందికి పైగా గాయపడ్డారు. భారీగా భద్రతాబలగాలను మోహరించి, ఇంటర్నెట్ వినియోగంపై ఆంక్షల వంటివి అమల్లో ఉన్నా కూడా హింసకు మాత్రం అడ్డుకట్టపడటం లేదు. శాంతిస్థాపనకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు చేస్తోన్న ప్రయత్నాలకు విఘాతం కలుగుతూనే ఉంది.

# జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు.. అమరనాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో గత రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల వరదలు పోటెత్తాయి. దాంతో అమరనాథ్ యాత్రకు శుక్రవారం తాత్కాలిక బ్రేక్ పడింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో బల్తాల్, పహల్గాం రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇంత భారీ వర్షంలో పవిత్ర అమరనాథ్ గుహలోకి యాత్రికులు వెళ్లడం కష్టమన్నారు. అందుకే 3,200 మంది యాత్రికులను నున్వాన్ పహల్గామ్ క్యాంపు దగ్గర, 4,000 మంది యాత్రికులను బల్తాల్ క్యాంపు దగ్గర నిలిపివేశామని చెప్పారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునఃప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 80 వేల మంది భక్తులు అమరనాథ్ యాత్రను పూర్తి చేసుకున్నారు.అయితే, జమ్మకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నెల 8, 9 తేదీల్లో కూడా కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. కాగా, 8వ బ్యాచ్‌కు చెందిన 7,010 మంది యాత్రికులు శుక్రవారం బఘవతి నగర్ బేస్ క్యాంపు నుంచి 247 వాహనాల్లో జమ్ము నుంచి కశ్మీర్ లోయకు బయలుదేరారు.



# స్మార్టా ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం : మంత్రి కొప్పుల ఈశ్వర్

హైదరాబాద్ : సేవా రంగంలో శ్రీనివాస మునిస్వామి రాధా అద్దంకి ఆయుర్వేద ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శ్రీనివాస మునిస్వామి రాధా అద్దంకి ఆయుర్వేద ట్రస్ట్ (ాఓఖీం) ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ల్యాప్ టాప్ లు పంపిణీ చేసి మాట్లాడారు.తెలంగాణకు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ శరత్ అద్దంకి విదేశాల్లో స్థిరపడి ాఓఖీం ట్రస్ట్ నిర్వహిస్తూ గడిచిన రెండు సంవత్సరాలుగా అందరికి విద్య, అందరికీ ఆరోగ్యం అనే కార్యక్రమం చేపడుతుండటం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యా సంస్థలకు చెందిన 152 మంది విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా దాదాపు పది కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు.స్వలాభం కోసం కాకుండా ప్రజా సేవే లక్ష్యంగా ట్రస్ట్ సేవలు అందించడం ద్వారా ఎంతో మంది పేదలకు మేలు చేసినవారవుతారని పేర్కొన్నారు. ఒక్క విద్యారంగంలోనే కాకుండా ఆరోగ్య, సేవా కార్యక్రమాలు కూడా చేపట్టడం ద్వారా పేదలకు వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. స్మార్టా ట్రస్ట్ కేవలం పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లయితే పేదలకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.అట్టడుగు వర్గాలకు చెందిన విద్యార్థులకు సహాయం చేస్తున్న ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులతో పాటు గురుకుల విద్యాసంస్థ అధికారులు పాల్గొన్నారు.



విభారె



## చిరుత దాడిలో రెండు మేకలు మృతి

ఒంగోలు ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దిగువమెట్ట తండాలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. దిగువ మెట్ట తండా గ్రామంలోకి ప్రవేశించిన చిరుత మేకల గుంపు పై దాడి చేసి రెండు మేకలను చంపితినింది. మరి కొన్ని మేకలు చిరుతపులి దాడిలో గాయ పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో చిరుత పులి గ్రామ పరిసర ప్రాంతాలలో తిరిగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారులు కూడా చిరుత పులి సంచారాన్ని ధ్రువీకరించారు. చిరుత పులి పాథ ముద్రలను కూడా గుర్తించారు. చిరుత పులి సంచారంతో స్థానిక ప్రజలు తీవ్ర భయా నీదోళన కు గురవుతున్నారు.. స్థానికంగా నల్లమల అటవీ ప్రాంతం ఉండడంతో చిరుత పులి ఆహారం కోసం గ్రామాలలోకి వచ్చినట్లు అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు.

## వివాహిత బలవన్మరణం

నెల్లూరు నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని పిచ్చిరెడ్డి తోపులో చిల్లకూరు సునీల్ అతని భార్య నయనశ్రీ కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి నయనశ్రీ తను ఉంటున్న. నివాసంలోనే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న నాయుడుపేట ఎస్హెచ్వో నరసింహారావు, ఎస్సై వేణుగోపాల్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె భర్త సునీల్ కుమార్ వద్ద నుండి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు

## రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేట పెద్ద కాలువ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మక్కపేట నుండి చిల్లకల్లు వైపు వస్తున్న లారీ ముందుగా ఉన్న స్కూటీని ఢీకొట్టింది. ఘటనలో దంపతులు సంఘటన స్థలంలో మృతి చెందారు. సంఘటన జరిగిన స్థలం హృదయ విదారకంగా మారింది. పాప ఎలాంటి గాయాలు లేకుండా మృత్యుంజయురాలుగా మిగిలిపోయింది. పాపను సమీపంలోని వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు. మృతులు ఖమ్మం జిల్లా మధిర కు చెందిన రాధాకృష్ణ లీలరాణి దంపతులుగా పోలీసులు గుర్తించారు.

## విశాఖలో మత్తు ఇంజక్షన్ల కలకలం

విశాఖపట్నం విశాఖపట్నంలో మత్తు ఇంజక్షన్లు కలకలం రేపాయి. ఆన్లైన్లో మత్తు ఇంజక్షన్ ల దందా గుట్టు రట్టయింది. ఆన్లైన్లో మత్తు ఇంజక్షన్లు సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. కళ్యాణ్ అనే వ్యక్తిని, మరో ముగ్గురిని అదుపులో తీసుకున్నారు. వంద రూపాయలకు కొని 250 రూపాయలకు అమ్ముతున్నట్లుగా గుర్తించారు. మత్తు ఇంజక్షన్ లను అహ్మదాబాద్ నుంచి విశాఖకు తరలిస్తున్నాట్లు సమాచారం.

# కామన్ సివిల్ కోడ్

### వైసీపీ స్టాండ్ ఏంటీ

విశాఖపట్టణం, జూలై 7, న్నికలు దగ్గరపడే కొద్దీ సీఎం జగన్మోహన్ రెడ్డికి కష్టాలు ఎక్కువవుతున్నాయి. ఇప్పటికే తన అవినీతి అక్రమాస్తుల కేసు, బాబాయ్ వివేకా హత్య కేసు రేపా మాపా అన్నట్లు టెన్షన్ పెడుతుంటే.. చెల్లి షర్మిల ప్రత్యర్థిగా రాష్ట్రంలో అడుగుపెడుతుందా? ఇన్నాళ్లు తనకు కేంద్రంలో సహకరించిన బీజేపీ ఇప్పుడు ప్రత్యర్థి టీడీపీతో పొత్తుకు వెళ్తుందా అనే అనుమానాలు మెదడును తొలచి వేస్తున్నాయి. ఇప్పటికే ప్రజలలో పెరిగిన వ్యతిరేకతకు తోడు ఒక్కసారి ఎన్నికల నగారా మోగితే.. పార్టీలో ఉండేది ఎవరో వెళ్ళేది ఎవరో అన్నట్లుంది పరిస్థితి. ఇది చాలదన్నట్లు ఇప్పుడు సీఎం జగన్ మోహన్ రెడ్డికి మరో సమస్య వచ్చి పడింది. అదే ఉమ్మడి పౌరస్మృతి బిల్లు. అదే కామన్ సివిల్ కోడ్. ఈ బిల్లు జగన్ పాలిట ముందు నుయ్యి వెనక గొయ్యిగా మారింది. ఎక్కడో కేంద్రం తీసుకొచ్చే బిల్లుతో రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏముందిలే అనుకుంటే పొరపాటే. ఎందుకంటే బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చే ఈ బిల్లుకు వైసీపీ చచ్చినట్లు ఆమోదం తెలపాలి. ఈ నాలుగేళ్ళలో బీజేపీ తెచ్చిన అన్ని బిల్లులకు, కేంద్రం తీసుకున్న అన్ని నిర్ణయాలకు వైసీపీ ఎంపీలు మారు మాట్లాడకుండా ఒకే చెప్పి ఓట్లేశారు. అందుకే కేంద్రం నుండి జగన్ మోహన్ రెడ్డికి సహకారం అందుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఈ నెలలో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు కూడా వైసీపీ మద్దతు తెలపాల్సి వస్తుంది. అయితే.. ఈ బిల్లుకు వైసీపీ కనుక ఒకే చెప్తే రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలు వైసీపీకి వ్యతిరేకంగా మారతారు. ప్రతిపక్షాలు ఇదే విషయాన్ని హైలెట్ చేసి మైనార్టీలకు దగ్గరవుతాయి. ఇన్నాళ్లు వైసీపీ, బీజేపీ అనుబంధం రహస్యంగానే సాగిందని బహిరంగ రహస్యమే. అయితే దీని వలన జగన్ మోహన్ రెడ్డికి ఇప్పటి వరకు పెద్దగా ఇబ్బంది ఎదురు కాలేదు. రాష్ట్రంలో కేంద్ర సంస్థల అమ్మకం, రాష్ట్రానికి రావాల్సిన వాటాలు ఇవ్వని కేంద్రానికి వైసీపీ అండగా ఉందని ప్రతిపక్షాలు విమర్శించినా వాటిని జగన్ పెద్దగా ఖాతరు చేయలేదు. కానీ ఇప్పుడు కామన్ సివిల్ కోడ్ బిల్లు విషయం మాత్రం మద్దతిస్తే ఒక తంటా మద్దతివ్వకుంటే మరో తంటా. ఆ బిల్లుకు మద్దతిస్తే వైసీపీకి చేటు జరగడం ఖాయం. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ నెల 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ప్రవేశ పెట్టనుంది. దీనికి జగన్ మద్దతు ప్రకటించడం తప్పని సరి అవుతుంది. ఈ బిల్లుకు మద్దతు తెలిపితే జగన్‌కు నష్టం జరిగే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఏపీలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కారు మద్దతు జగన్ కు ఎంతో కీలకం. కనుక ఆయన తప్పక ఉమ్మడి పౌరస్మృతికి మద్దతు తెలపాల్సి ఉంటుంది. కానీ, ఈ బిల్లుకు జగన్ మద్దతు తెలిపితే రాష్ట్రంలో మైనార్టీలు దూరం అవడం గ్యారంటీ. ఉమ్మడి పౌరస్మృతిని ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. దీనిని తమ మత స్వేచ్ఛపై జరుగుతున్న దాడిగా పేర్కొంటున్న ఈ సామాజిక వర్గం.. బిల్లుకు ఒకే చెప్పిన జగన్‌పై ఆగ్రహించే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు. అయితే, తాము మాత్రమే కాకుండా.. అన్ని పార్టీలు ఉమ్మడి పౌరస్మృతికి జై కొట్టిన నేపథ్యంలో తమకు ప్రత్యేకంగా వచ్చే ఇబ్బంది లేదని వైసీపీ నాయకులు చెబుతున్నారు. కానీ, కొన్నేళ్లుగా ముస్లింలు జగన్‌కు అండగా ఉంటుండగా.. ఇప్పుడు వారి అభిప్రాయానికి విరుద్ధంగా జగన్ నిర్ణయం తీసుకుంటే మాత్రం వారి ఆగ్రహానికి గురికాక తప్పదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# తెలంగాణ బాటలో ఏపీ

విజయవాడ, జూలై 7, తెలంగాణలో 2014 తర్వాత ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లో ఓపెన్ కోటా రిజర్వేషన్లను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఏపీలో కూడా కొత్త మెడికల్ కాలేజీలకు అవే నిబంధనలు వర్తింప చేయనున్నారు. దీంతో తెలంగాణ స్థానికత కలిగిన వారికి ఏపీలో సీట్లు కేటాయించరు. తెలంగాణ స్థానికత కలిగిన వారికే కొత్త మెడికల్ కాలేజీల్లో పూర్తిగా మెడికల్ సీట్లను కేటాయించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ స్టేట్ మెడికల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్ కు సవరణ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజషన్ యాక్ట్ మరియు ఆర్టికల్ 371ఆ నిబంధనలకు లోబడి అడ్మిషన్ రూల్స్ కు సవరణ చేశారు. ఈ నిబంధనల ప్రకారం 2014 జూన్ 2 తర్వాత ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లోని కాంపిటేటివ్ అథారిటీ కోటాలోని 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సర్కారు మెడికల్ కాలేజీ సీట్లలో ఓపెన్ కేటగిరీ క్లోజ్ చేయడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా మేల్కొంది. ఏపీలో అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్ర విద్యార్థులకే చెందేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు నిర్ణయించారు. మెడికల్ కాలేజీల్లో సీట్ల కేటాయింపుపై తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో హెల్త్ వర్సిటీ అధికారులు బుధవారం సుదీర్ఘంగా చర్చించారు. 15శాతం ఓపెన్ కేటగిరీని తొలగిస్తే లాభమా? నష్టమా? అన్నదానిపై సమగ్రంగా చర్చించారు. ఎంబీబీఎస్‌తో పాటు పీజీ మెడికల్ సీట్ల భర్తీలో కూడా ఓపెన్ కేటగిరీని తొలగించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా న్యాయ శాఖ సలహా తీసుకోనున్నారు. తెలంగాణ మాదిరి ఏపీలో ఓపెన్ కేటగిరీ రద్దుపై వెంటనే నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదు. తెలంగాణలో మెడికల్ సీట్లన్నీ మొత్తం ఒకే రీజియన్ పరిధిలో ఉంటాయి. స్థానికత ప్రకారం సీట్ల భర్తీ మొత్తం ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే ఉంటుంది. 15 శాతం కోటా రద్దు చేస్తే మిగిలే సీట్లు ఆ రాష్ట్రంలోని అన్ని జిల్లాల విద్యార్థులకు లభిస్తాయి. ఏపీలో అలాంటి పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఆంధ్రా యూనివర్సిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అని రెండు రీజియన్లు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రా, రాయలసీమ, తెలంగాణలుగా మూడు రీజియన్ల వారీ సీట్ల కేటాయింపు జరిగేది. మెడికల్ సీట్లలో 15 శాతం ఓపెన్ కేటగిరీ రద్దు చేస్తే మొత్తం సీట్లను ఏ రీజియన్ విద్యార్థులు ఆ రీజియన్‌లోనే తీసుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎంబీబీఎస్, పీజీ సీట్లు అత్యధికంగా ఆంధ్రా వర్సిటీ పరిధిలోనే ఉన్నాయి. ఎస్వీయూ పరిధిలో తక్కువగా ఉన్నాయి. దీంతో ఓపెన్ కేటగిరీ రద్దు చేస్తే ఎస్వీయూ పరిధిలోని విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఆంధ్రా, ఎస్వీయూ పరిధిలో 15 శాతం ఓపెన్ కేటగిరీ సీట్లను యథాతథంగా ఉంచితే తెలంగాణ విద్యార్థులకు కూడా అందులో సీట్లు పొందే అవకాశం ఉంటుంది. 15 శాతం ఓపెన్ కేటగిరి రిజర్వేషన్ ఇస్తే ఎవరైనా వచ్చి సీటు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను అధిగమించేందుకు ఆంధ్రా, రాయలసీమ రీజియన్లకు అమోదయోగ్యంగా ఉండేలా విధానాన్ని రూపొందించాలని భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయంతో ఏపీ కూడా ఓపెన్ కేటగిరీ సీట్ల భర్తీ క్లోజ్ చేయాలని నిర్ణయించింది. గురువారం ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో హెల్త్ వర్సిటీ అధికారులు భేటీలో దీనిపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో కూడా పెద్ద సంఖ్యలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో సీట్ల భర్తీలో రిజర్వేషన్ నిబంధనలు మారనుండటంతో స?థానిక విద్యార్థులకు అదనంగా సీట్లు దక్కే అవకాశం ఉంది.

# ఎన్డీయేే కూటమిలోకి టీడీపీ...

విజయవాడ, జూలై 7, నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ పేరుతో బీజేపీ మిత్రపక్షాల కూటమి కేంద్రంలో అధికారంలో ఉంది. ఈ కూటమిలో గతంలో తెలుగుదేశం పార్టీ కూడా భాగమే. అయితే విభజన హామీలు నెరవేర్చలేదని 2018లో కూటమి నుంచి టీడీపీ బయటకు వచ్చింది. ఇప్పుడు మరోసారి బీజేపీ ఎన్డీఏ కూటమిలో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నెల పద్దెనిమిదో తేదీన ఢిల్లీలోని అశోకా హోటల్‌లో ఎన్డీఏ పక్షాల కూటమి సమావేశం జరగనుంది. అనూహ్యంగా ఈ కూటమి సమావేశానికి రావాలని తెలుగుదేశం పార్టీకి బీజేపీ ఆహ్వానం పంపింది. ఈ అంశంపై దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ఒక్కటీడీపీనే కాకుండా ఎన్డీఏ కూటమిలో ఉండి బయటకు వెళ్లిపోయిన శిరోమణి అకాలీ దళ్‌తో పాటు.. రామ్ విలాస్ పాశ్వాన్ కుమారుడు నిర్వహిస్తే లోక్ జనశక్తి పార్టీని కూడా ఆహ్వానించారు. దీంతో ఎన్డీఏను పూర్తి స్థాయి లో విస్తరించడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నట్లుగా కనిపిస్తోంది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఇటీవలి కాలంలో బీజేపీతో సన్నిహితంగా ఉంటున్నారు. కొద్ది రోజుల కిందట ఢిల్లీలో అమిత్ షాతో పాటు జేపీ నడ్డాలతో సమావేశం అయ్యారు. ఆ సమావేశం వివరాలేమీ బయటకు రాలేదు. చంద్రబాబునాయుడు కూడా బీజేపీతో పొత్తుల అంశంపై ఎప్పుడూ స్పందించలేదు. ఓ జాతీయ మీడియా చానల్‌తో ఇటీవల మాట్లాడినప్పుడు మోదీ విధానాలను సమర్థిస్తానని.. ఎన్డీఏలో చేరికపై కాలమే నిర్ణయిస్తుందని చెప్పారు. ఆ తర్వాత బీజేపీ వైపు నుంచి కూడా పెద్దగా స్పందన రాలేదు. కానీ ఇటీవల రాష్ట్రంలో రెండు బహిరంగసభలను నిర్వహించిన సందర్భంగా ఏపీలోని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర విమర్శలు చేశారు. దీంతో బీజేపీ స్టాండ్.. తెలిసిపోయిందని.. టీడీపీతో పొత్తు కోరుకుంటోందని అనుకున్నారు. అయితే వైఎస్ఆర్‌సీపీ అదినేత జగన్మోహన్ రెడ్డి.. బీజేపీ అగ్రనేతలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. రెండు రోజుల కిందట కూడా ఆయన ఢిల్లీ వెళ్లి అమిత్ షా, ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ ఎన్డీఏలో చేరుతుందనే ఊహాగానాలు వినిపిస్తోంది. వచ్చే మంత్రి వర్గ విస్తరణలో ఆ పార్టీకి కేబినెట్ బెర్తులు కేటాయిస్తారన్న ప్రచారమూ జరిగింది. అదే సమయంలో బీజేపీకి టీడీపీని దూరంగా ఉంచడానికి.. తాము కూడా ఎన్డీఏలో చేరుతామన్న సంకేతాలను జగన్.. ఇచ్చారని కూడా అంటున్నారు. అయితే అనూహ్యంగా తెలుగుదేశం పార్టీకి ఎన్డీఏ మీటింగ్ కు ఆహ్వానం పంపడం అంటే.. బీజేపీ.. టీడీపీనే ఎంపిక చేసుకున్నట్లుగా భావిస్తున్నారు. అయితే ఎన్డీఏ సమావేశానికి ఆహ్వానం వచ్చిందా లేదా.. అన్నదానిపై తెలుగుదేశం పార్టీ వర్గాలు ఇంకా స్పందించలేదు. ఒక వేళ ఆహ్వానం వస్తే వెళ్తారా లేదా అన్నదానిపైనా స్పష్టత లేదు. ఎన్డీఏలో చేరడానికి టీడీపీ .. బీజేపీ, వైసీపీకి మధ్య ఉన్న బంధంపై క్లారిటీ కోరే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ అంశంపై గతంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడు చేసిన విమర్శలు కూడా హాట్ టాపిక్ అయ్యాయి. మొత్తంగా దేశ రాజకీయాలతో పాటు ఏపీ రాజకీయాల్లోనూ కీలక పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 9 నుంచి వారాహి యాత్ర




హైదరాబాద్, జూలై 7, (న్యూస్ పల్స్)నసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి విజయ యాత్ర రెండో ఫేజ్ షెడ్యూల్ ఖరారైంది. ఏలూరు నుంచి రెండో విడత యాత్ర చేపట్టాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5గంటలకు ఏలూరులో నిర్వహించే బహిరంగసభతో యాత్ర ప్రారంభమవుతుందని జనసేన పార్టీ నేత పి.హరిప్రసాద్ తెలిపారు. వారాహియాత్రి రెండో దశ గురించి చర్చించేందుకు హైదరబాద్ నుంచి గన్నవరం వచ్చిన పవన్.. మంగళగిరి పార్టీ కార్యాలయంలో రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో ఏలూరుతో పాటు దెందులూరు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, తణుకు నియోజకవర్గాల నాయకులతో స్థానిక రాజకీయ పరిస్థితులపై పవన్ చర్చించనున్నారు. ఇక పవన్ కల్యాణ్ చేపట్టిన తొలి విడత వారాహి యాత్ర సూపర్ సక్సెస్ అయింది. వారాహి యాత్రకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. ఎక్కడ సభ పెట్టినా.. ఇసుకేస్తే రాలనంతగా ప్రజలు, జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు తరలివచ్చారు. నిండుగా కనిపించిన పవన్ సభలు అధికార, ప్రతిపక్ష పార్టీల్లో సైతం ఆందోళన కలిగించాయి.

## జూలై 14 చంద్రయాన్...



నెల్లూరు, జూలై 7, చంద్రుడిపై పరిశోధనలు లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపడుతున్న చంద్రయాన్ 3 ప్రయోగానికి తేదీ, సమయాన్ని ఇస్రో ప్రకటించింది. జూలై 14న మధ్యాహ్నం 2.35 నిమిషాలకి ప్రయోగం చేపడతామని ఇస్రో ట్వీట్ చేసింది. ఇటీవలే ఈ ప్రయోగంలో భాగంగా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ-ఎంకే ఎ౩ఎ (జియోసింక్రోనస్ లాంచ్ వెహికల్ మార్క్ ఎ౩ఎ) తో అనుసంధానించారు. చంద్రుడిపైకి భారత్ ఉపగ్రహాన్ని పంపుతున్న మూడో ప్రయోగం ఇది. చంద్రయాన్-2 కు కొనసాగింపుగా దీన్ని ఇస్రో చేపడుతోంది. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ కోసం ఈ ప్రయోగాన్ని చేపడుతున్నారు. ఇప్పటి వరకు రష్యా, అమెరికా, చైనా మాత్రమే చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయగలిగాయి. జులై 13వ తేదీన చంద్రయాన్ -3 ప్రయోగాన్ని చేపట్టేందుకు అన్ని సిద్ధం చేస్తోంది ఇస్రో. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరి కోట స్పేస్ సెంటర్ నుంచి ఈ మిషన్ ను చేపట్టనున్నారు.

## అమృతవల్లి అమ్మవారికి జ్యేష్ఠాభిషేకం



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7 విభారె న్యూస్ :- ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శుక్రవారం శ్రీ అమృతవల్లి అమ్మవారికి జ్యే వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం నవ కళాశాలతో కోనేరు జలాలను తీసుకుని అహోబిల మాడవీధుల గుండా ఊరేగింపుగా వేదమంత్రాల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీ అమృతవల్లి అమ్మవారికి నవ కలశ స్నపనం, స్వస్తి వాచనంతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అహోబిలం 46వ పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహదేసికన్ స్వామి దివ్య కరములతో జ్యేష్ఠాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు.

## నిరాధార ఆరోపణలు చేయడం భూమా కిషోర్ రెడ్డికి తగదు



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7 విభారె న్యూస్ :-ఆళ్లగడ్డ తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదని నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని వైకాపా నాయకులు ఉయ్యాలవాడ మండల అధ్యక్షులు బుడ్డా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల నాని కార్యాలయంలో ఆయనతోపాటు హరివరం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె నిద్రలో భాగంగా బిజెపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి తమ గ్రామంలో పర్యటించి వాస్తవాలు తెలుసుకోకుండా తమపై ఆరోపణలు చేశారని ఆయనకు ఇది తగదని అన్నారు. హరివరం గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో గ్రామానికి చెందిన బోల్లపు లక్ష్మీదేవి, శీలార్ బి లు మరణించారన్నారు. చనిపోయిన కుటుంబాల వారిని గంగుల ఇందిరమ్మ పరామర్శించి వారి కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా గ్రామ నాయకుల అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మరణించిన వారి పేర్లను శాసనసభ్యులు గంగుల నాని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపడం జరిగింది అన్నారు. ఇందుకు సంబంధించి బోల్లపు లక్ష్మీదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కు మంజూరు చేయడం జరిగింది అన్నారు. బాధిత కుటుంబానికి సమాచారం అందించిన వారు స్పందించలేదన్నారు. మరణించింది ఇద్దరైతే ఒకరికే చెక్కు రావడంతో తాము ఇరువురికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే గంగుల నాని దృష్టికి తీసుకెళ్లి ఇద్దరికీ చెక్కు లు వచ్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని చెప్పడం జరిగిందన్నారు. బాధితుల్లో ఒకరు బీజేపీకి చెందిన వారైనప్పటికీ తాము అందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే పంపడం జరిగింది అన్నారు. ఈ విషయాలని పూర్తిగా తెలుసుకోకుండా కమిషన్ల కోసమే వైకాపా నాయకులు చెక్కులు ఇవ్వలేదని బాధితులు తనతో చెప్పారని భూమ కిషోర్ రెడ్డి ఆరోపణ చేయడం జరిగిందన్నారు. మేము మామూల్లు అడిగామని భూమా కిషోర్ రెడ్డి నిరూపించాలని బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. రేనాటి గడ్డలో ఉన్న మేము ఆస్తులు పోగొట్టుకునే ప్రజాసేవ చేస్తున్నామని, మామూళ్ల కోసం పాకులాడే వారము కాదన్నారు. మీ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నాలు మానుకోవాలని వారు హితవు పలికారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కమిషన్లు ఎవరు తీసుకుంటారు అందరికీ తెలుసని, తమపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. భూమా కిషోర్ రెడ్డి నిజ నిర్ధారణ కమిటీ వేసుకొని నిజాలు తెలుసుకోని ఆపై మాట్లాడాలని అన్నారు.

# తరచూ చేతులు శుభ్రపరచుకుంటున్నారా? లేదంటే కరోనావైరస్ మిమ్మల్ని వెంటాడుతుంది!!



ఇండియాలో కరోనావైరస్: కరోనా వైరస్ తో పోరాడటానికి చేతుల పరిశుభ్రత తప్పనిసరి ఎందుకంటే? సురక్షితంగా ఉండటానికి మీ చేతులను ఎప్పుడు, ఎలా కడగాలి అని తెలుసుకుందాం.కరోనావైరస్ వ్యాప్తి బుధవారం తీవ్రమైన మలుపు తిరిగింది, ఆరోగ్య మంత్రిత్వ శాఖ 23 కొత్త కేసులను నిర్ధారించింది. మరో రోజు తర్వాత భారతీయ కేసుల సంఖ్య 29 కి చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఆసుపత్రులలో చాలా మంది ఇప్పటికీ పరిశీలనలో ఉన్నారు. బహిరంగ సభలకు దూరంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులకు సూచించింది. %జూు×ఱ%-19 అని కూడా పిలువబడే కరోనావైరస్ సోకిన వ్యక్తి నుండి సులభంగా వ్యాపిస్తుంది. కరోనావైరస్ సోకిన వ్యక్తి దగ్గు, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, గొంతు నొప్పి వంటి లక్షణాలను అనుభవించవచ్చు మరియు కొంతమంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడవచ్చు. కరోనావైరస్ వ్యాప్తిని నివారించడానికి సరైన మార్గం ముందు జాగ్రత్త చర్యలను అనుసరించడం చాలా ముఖ్యం.తరచూ చేతులు శుభ్రపరచుకుంటున్నారా? లేదంటే కరోనావైరస్ మిమ్మల్ని వెంటాడుతుంది!!కరోనావైరస్ వ్యాప్తిని నివారించడానికి మీరు అనుసరించాల్సిన ప్రాథమిక దశ హ్యాండ్ వాషింగ్. నీరు లేదా సబ్బుతో చేతులు కడుక్కోవడం లేదా ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ వాడకం వైరస్ తో సంబంధాన్ని నివారించడానికి ఉత్తమమైన పద్ధతిగా భావిస్తారు.తరచు చేతులు కడగడం ఎందుకు అంత ముఖ్యం?సోకిన వ్యక్తి దగ్గు మరియు తుమ్ము ఉంటే కొరోనావైరస్ చిన్న బిందువుల ద్వారా వ్యాపిస్తుంది. అటువంటి ఉపరితలాలను పీల్చడం లేదా తాకడం సంక్రమణ వ్యాప్తికి దారితీస్తుంది. సంక్రమణ వ్యాప్తికి ప్రాథమిక పరిశుభ్రతను పాటించడం చాలా ముఖ్యం. మీరు ప్రయాణించేటప్పుడు లేదా మీ ఇంటి వెలుపల ఉన్నప్పుడు, మీరు రోజంతా వివిధ ఉపరితలాలను తాకుతారు. మీరు వైరస్‌ను సంక్రమణతో ఏదైనా ఉపరితలాన్ని తాకితే దాన్ని పట్టుకోవచ్చు.మీ చేతులను సబ్బు మరియు నీటితో కడగడం లేదా ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ రబ్ ఉపయోగించడం వల్ల మీ చేతుల్లో ఉండే వైరస్లను చంపుతుంది. అలాగే, చేతులు కడుక్కోవడానికి ముందు మీ కళ్ళు, ముక్కు మరియు నోటిని తాకకుండా ఉండండి.మీరు ఎప్పుడు చేతులు కడుక్కోవాలి?మీరు ఎప్పుడు చేతులు కడుక్కోవాలి?


మామూలు కంటే తరచుగా చేతులు కడుక్కోవాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, మీరు చేతులు కడుక్కోవాలి. దగ్గు లేదా తుమ్ము తరువాత జబ్బుపడినవారిని చూసుకునేటప్పుడు మీరు ఆహారాన్ని తయారుచేసే ముందు, సమయంలో మరియు తరువాత తినడానికి ముందు టాయిలెట్ వాడకం తరువాత చేతులు మురికిగా కనిపించి ఉన్నప్పుడు సాధు జంతువులు లేదా జంతువుల వ్యర్థాలను తొలగించిన తరువాత అవసరమైనప్పుడు మరియు ఎక్కడైనా మీ చేతులను ఉంచడానికి ఎల్లప్పుడూ ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్‌ను ఉంచండి మరియు క్రమం తప్పకుండా మీ చేతులను బాగా కడగాలి.చేయవలసినవి మరియు చేయకూడనివిచేతులు కడుక్కోవడం సంక్రమణను నివారించడానికి సులభమైన మార్గం. మీ చేతులు ఎప్పుడు కడగాలి, హ్యాండ్ శానిటైజర్‌ను ఎలా ఉపయోగించాలో మరియు మీ పిల్లలతో ఎలా వ్యవహరించాలో తెలుసుకోండి. రోజూ చేతులు కడుక్కోవడం అనారోగ్యానికి గురికాకుండా మరియు వ్యాధిని వ్యాప్తి చేయడానికి ఉత్తమ మార్గం. ఎప్పుడు, ఎలా చేతులు సరిగా కడగాలి చూద్దాం.ఎప్పుడు చేతులు కడుక్కోవాలిమీరు రోజంతా ప్రజలను మరియు వస్తువులను తాకినప్పుడు, సూక్ష్మక్రిములు మీ చేతుల్లో పేరుకుపోతాయి. మీరు మీ కళ్ళు, ముక్కు లేదా నోటిని తాకినట్లయితే, ఈ సూక్ష్మక్రిములు ఎక్కువ ప్రదేశాలకు వ్యాపిస్తాయి. మీ చేతులను సూక్ష్మక్రిములు లేకుండా ఉంచడం అసాధ్యం అయితే, క్రమానుగతంగా మీ చేతులు కడుక్కోవడం బ్యాక్టీరియా, వైరస్లు మరియు ఇతర సూక్ష్మజీవుల వ్యాప్తిని నివారించడంలో సహాయపడుతుంది.మీ చేతులు కడుక్కోవడానికి సరైన మార్గంమీ చేతులు కడుక్కోవడానికి సరైన మార్గంచేతులు కడుక్కోవడానికి సరైన మార్గం ఉంది. దీనిని ఐదు దశలుగా విభజించవచ్చు మీ చేతులను (మరియు ముంజేయిని) శుభ్రమైన నీటితో కడగాలి. కుళాయిని ఆపివేసి, చేతులకు యాంటీబ్యాక్టీరియల్ బ్బును వర్తించండి. మీ చేతులను కలిపి రుద్దండి మరియు సబ్బును రుద్దండి. మీ మణికట్టు, వేళ్లు మరియు మీ గోళ్ళ క్రింద సబ్బుతో రుద్దరడం మర్చిపోవద్దు.లి కనీసం 20 సెకన్ల పాటు మీ చేతులను స్క్రబ్ చేయండి.మీ చేతులను శుభ్రమైన కాగితం లేదా టవల్ మరియు హ్యాండ్ డ్రైయర్‌తో ఆరబెట్టండి.ఈ పనులు చేసినప్పుడు మీరు చేతులు కడుక్కోవచ్చుఈ పనులు చేసినప్పుడు మీరు చేతులు కడుక్కోవచ్చు ఆహారం తయారీ గాయాలకు చికిత్స చేసేటప్పుడు లేదా రోగులను చూసుకునేటప్పుడులి కాంటాక్ట్ లెన్స్‌లను ఉంచేటప్పుడు లేదా తొలగించేటప్పుడుటాయిలెట్ ఉపయోగిస్తున్నప్పుడు డైపర్ మార్చేటప్పుడు లేదా టాయిలెట్‌తో పిల్లవాడిని శుభ్రపరిచేటప్పుడు జంతువులను తాకినప్పుడు, ఆహారం లేదా జంతువుల వ్యర్థాలను కదిలించడం ముక్కు కారటం, దగ్గు లేదా తుమ్మువ్యర్థాలను నిర్వహించేటప్పుడుదగ్గు, తుమ్ము, జలుబుదగ్గు, తుమ్ము, జలుబుమీ ముక్కు దగ్గు లేదా తుమ్ము అయితే చాలా జాగ్రత్తలు తీసుకోండి. తుమ్ము నుండి వచ్చే అంటువ్యాధులు గాలిలో గంటలు ఉండిపోతాయి మరియు అనేక రకాల వైరస్లు జలుబుకు కారణమవుతాయి. ఒక వ్యక్తికి ఇన్ఫ్లుఎంజా వైరస్ సోకిన తరువాత, వైరస్ లేదా బ్యాక్టీరియా మన శరీర ఉపరితలంపై నిమిషాల నుండి గంటలు జీవించగలదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.రెస్టారెంట్ల విషయంలో జాగ్రత్తగా ఉండండిమీరు తినడానికి బయటకు వెళ్ళినప్పుడు, మీరు తలుపులు తెరవడానికి, కుర్చీని బయటకు తీయడానికి మరియు మెనుని నిర్వహించడానికి మీ చేతులను ఉపయోగిస్తారు. కాబట్టి, మీరు తినడానికి ముందు చేతులు కడుక్కోవాలి.పబ్లిక్ రెస్ట్రూమ్‌లలోవిశ్రాంతి గదిని ఉపయోగించిన తర్వాత మిల్లర్లు చేతులు కడుక్కోవడం కూడా గమనించాల్సిన విషయం. పబ్లిక్ రెస్ట్రూమ్ తలుపు అణువు యొక్క కేంద్రం. మీరు మీ చేతులను బాగా చూసుకోవాలి.

మీ చేతులు శుభ్రంగా ఉంచడానికి తలుపు తెరవడానికి న్యాప్‌కిన్లు లేదా కాగితం ఉపయోగించండి.శానిటైజర్ మీ చేతులు శుభ్రంగా ఉంచడానికి శానిటైజర్‌ను కూడా వాడండి. కనీసం 60 శాతం ఆల్కహాల్ కలిగి ఉన్న శానిటైజర్ వాడండి. కనీసం 20 సెకన్ల పాటు మీ చేతుల్లో రుద్దండి. చేతులు చాలా మురికిగా లేదా జిడ్డుగా ఉంటే ఇది పనిచేయదు.పిల్లలను కూడా ప్రోత్సహించవచ్చుమీ పిల్లలను తరచుగా చేతులు కడుక్కోవడానికి ప్రోత్సహించండి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారికి సహాయపడండి. దీన్ని ఎలా చేయాలో వారికి నేర్పండి. చిన్న పిల్లలకు ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్ వాడకాన్ని పర్యవేక్షించండి. ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్లను మింగడం ప్రమాదకరం.

# రోజూ చేసే ఈ కామన్ మిస్టేక్స్ వల్ల జుట్టు రాలడం అధికం అవుతుంది..



మందపాటి అందమైన జుట్టు ఉండాలనే కోరిక ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ నేటి ప్రపంచంలో జుట్టు సమస్య ఏమిటంటే ఇది ప్రతి ఒక్కరినీ దూరంగా ఉంచుతుంది. ప్రతి ఒక్కరూ జుట్టు అందంగా ఆకర్షనీయంగా ఉండాలని జాగ్రత్తగా చూసుకోవడానికి ప్రయత్నిస్తారు అనేది నిజం. అయినప్పటికీ, మన దైనందిన జీవితంలో చాలా సాధారణమైన తప్పులు జుట్టు ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. జుట్టు సంరక్షణలో అతి పెద్ద తప్పు ఏమిటంటే, జుట్టుకు రంగు వేయడం, స్టైల్ కోసం జుట్టును హీట్ చేయడం, రసాయనాలను ఉపయోగించడం. కానీ కొన్ని చిన్న తప్పులు మీ జుట్టును నాశనం చేస్తాయని మీరు నమ్ముతున్నారా? నమ్మాలి ఈ సాధారణ తప్పులలో కొన్నింటిని మేము మీకు ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నాము.. 1. వేడి నీటిలో షవర్ చేయడం జుట్టును వేడి నీటిలో స్నానం చేయడం అందరికీ నచ్చుతుంది. కానీ అలా చేసే అలవాటు మీరు ఊహించని విధంగా మీ జుట్టును నాశనం చేస్తుంది. అధిక వేడి నీటితో జుట్టును కడగడం లేదా స్నానం చేయడం వల్ల జుట్టులోని సహజ నూనె మరియు పోషకాలను కోల్పోతుంది. కాబట్టి మీరు మీరు తలస్నానం చేయాల్సి వస్తే తలకు గోరువెచ్చని నీటిని ఉపయోగించండి మరియు కండీషనర్‌ను చల్లటి నీటితో వాడండి. ఇది జుట్టు యొక్క క్యూటికల్స్ ను మూసివేయడానికి మరియు జుట్టు ఆరోగ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది. 2. జుట్టును ఆరబెట్టడానికి టవల్ ఎంపిక తప్పుగా ఉండటం సాధారణంగా మనం శరీరం మరియు జుట్టును ఆరబెట్టడానికి ఒకే టవల్ ఉపయోగిస్తాము. కానీ అలా చేయడం వల్ల తలలో తేమ పీల్చుకోదు. అందువల్ల తలకు మెత్తగా ఉండే కాటన్ టవల్ ను ఉపయోగించడం వల్ల జుట్టుకు హాని కలగకుండా ఉంటుంది. జుట్టు నుండి తేమను గ్రహిస్తుంది. ఒకే టబల్ ఉపయోగించడం వల్ల జుట్టు విరిగిపోయి ఇబ్బందుల్లో పడతారు. సాధారణ టెర్రిక్లాత్ తువ్వాళ్లు జుట్టు మీద కఠినంగా ఉంటాయి మరియు తగినంత జుట్టు ఘర్షణకు కారణమవుతాయి. కాబట్టి మీరు ఏమి చేయగలరో దానికి సమాధానం మైక్రోఫైబర్ తువ్వాళ్లు లేదా జుట్టు కోసం తయారు చేసిన హెయిర్ టవల్స్ కూడా వాడండి. జుట్టును సున్నితంగా తీయడానికి వాటిని కొనడం లేదా మీ పాత కాటన్ టీ-షర్టులను ఉపయోగించడం మంచిది. 3. అధిక డ్రై షాంపూల వాడకం హెయిర్ షాంపూ రోజువారీ జుట్టు ఉత్పత్తులలో ఒకటి. కొంతమంది జుట్టును రిఫ్రెష్ చేయడానికి పొడి షాంపూలను ఉపయోగించడం అలవాటు చేసుకుంటారు, ముఖ్యంగా వారు సోమరితనం ఉన్నప్పుడు. కానీ ఇది చాలా చెడ్డ పద్ధతి. పొడి షాంపూని అధికంగా వాడటం వల్ల చర్మం రంధ్రాలను మూసివేసి జుట్టు నుండి అవసరమైన పోషకాలను తొలగిస్తుంది. ఇది అన్ని రకాల జుట్టు సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి పొడి షాంపూలను వీలైనంత వరకు నిషేధించండి. 4. జుట్టు దువ్వెనలో పొరపాట్లు అధిక పీడనం జుట్టు చిందరవందరగా లేదా చిన్న నోడ్యూల్స్ ద్వారా దువ్వినప్పుడు జుట్టు విరిగిపోతుంది. బదులుగా, మీ జుట్టును వీలైనంత నిదానంగా దువ్వాలి. మృదువైన వెడల్పు పళ్ళు ఉన్న దువ్వెన ఉపయోగించండి. చాలా టైట్ బ్యాండ్ వాడటం మరియు జుట్టును పైకి లాగడం కూడా మంచిది కాదు. జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంది. 5. దిండు కవర్స్ మీరు ఈ విషయంలో కొంచెం ఆశ్చర్యకరంగా మరియు ప్రవర్తనాత్మకంగా చూడవచ్చు. కానీ నిజం ఏమిటంటే కొన్ని దిండు కవర్లు మీ జుట్టును కూడా దెబ్బతీస్తాయి. సాధారణంగా ఉపయోగించే కాటన్ దిండు కవర్లు జుట్టు చిక్కులు, జుట్టు విచ్ఛిన్నం మరియు జుట్టు రాలడం వంటివి పెంచుతాయి. సిల్కీ మృదువైన దిండు కవర్లు నిద్రవేళకు సిఫార్సు చేయబడతాయి. మీరు నిద్రపోయేటప్పుడు ఇవి జుట్టుకు హాని కలిగించవు. రోజూ కలిసి చేసే సాధారణ తప్పులు కూడా జుట్టు ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతాయి. మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోకుండా మీరు పెద్ద తప్పులు చేయకపోతే మీ జుట్టును నిర్వహించడం చాలా కష్టమైన పని. ఏదేమైనా మీ జుట్టు ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి.



# ముఖం మరియు శరీరంపై కనిపించే తెల్లని మచ్చల కోసం సాధారణ ఇంటి చిట్కాలు



శరీరంలో తెల్లని మచ్చలు పి ఆల్బా లేదా శరీరంలో పాలిమార్ఫిక్ లైట్ విస్ఫోటనం అనే పరిస్థితి వల్ల కలుగుతాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి చేసే కణాలు దొరికినప్పుడు తెల్లటి మచ్చలు వంటి ఈ రకమైన బొల్లి కణాలు లేదా మచ్చలు ముఖం మీద మరియు శరీరంపై కనిపిస్తాయి. కానీ ఈ రకమైన చర్మ సమస్యను చాలా తీవ్రంగా తీసుకోవాలి, ఎందుకంటే ఇది బహిరంగంగా ఉండటం వల్ల మన విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ముఖం మీద మాత్రమే కాదు, శరీరంలోని ఏ భాగానైనా. సూర్యుని అతినీలలోహిత కిరణాలకు చర్మం గురికావడం వల్ల ఈ రకమైన తెల్లని మచ్చలు కూడా వచ్చే అవకాశం ఉంది. పిగ్మెంటేషన్ మొదట సూర్యకిరణాల వల్ల చర్మంలో కనిపిస్తుంది మరియు తరువాత అది తెల్లని మచ్చలుగా మారుతుంది. ఈ రోజుల్లో మార్కెట్లో అనేక రకాల క్రీములు మరియు లోషన్లు అందుబాటులో ఉన్నాయి, ఈ సమస్యను పరిష్కరిస్తారు. తయారీ సంస్థలు వడదెబ్బ మరియు తెల్లని మచ్చలను నివారిస్తాయని హామీ ఇస్తున్నాయి. కానీ ఎక్కువ సమయం తీసుకుంటే అది దుష్ప్రభావాలకు కారణమవుతుంది. అయితే వీటి కంటే ఎక్కువ ప్రభావవంతమైన అనేక హెూం రెమెడీస్ చర్మ సమస్యలను తగ్గించగలవు. ఈ రకమైన తెల్ల మచ్చలను తొలగించడానికి చేయగలిగే కొన్ని హెూం రెమెడీస్ జాబితాను ఇక్కడ మేము మీకు అందిస్తున్నాము. కొబ్బరి నూనె కొబ్బరి నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి మరియు ఇది చర్మంపై తెల్లని మచ్చలను తొలగించడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ మరియు తేమగా చేస్తుంది. కావలసినవి: • 2-3 స్పూన్ల కొబ్బరి నూనె ఉపయోగ విధానం: కొబ్బరి నూనె కొన్ని చుక్కలను తీసుకొని తెల్లటి మచ్చలు ఉన్న చర్మ ప్రాంతానికి మసాజ్ చేయండి. సుమారు 5 నిమిషాలు ఇలా చేయండి. ప్రతి రాత్రి పడుకునే ముందు ఈ అలవాటును పాటించండి. మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన వెంటనే శుభ్రం చేసుకోండి. అల్లం కావలసినవి: • అల్లం రసం ఉపయోగ విధానం: కొన్ని అల్లం ముక్కలు రుబ్బు లేదా జాజీ రసం తీసుకోండి.ఈ తాజా అల్లం రసాన్ని చర్మంపై తెల్లటి మచ్చలకు రాయండి. ఇది మీ చర్మంపై 5 నుండి 10 నిమిషాలు ఉండనివ్వండి. తరువాత సహజ నీటితో శుభ్రం చేసుకోండి. గ్రీన్ టీ కావలసినవి: • గ్రీన్ టీ బాగ్ • 1 కప్పు నీరు • కాటన్ కర్రలు ఉపయోగ విధానం: ఒక కప్పులో నీరు వేడి చేసి అందులో గ్రీన్ టీ బ్యాగ్ ముంచండి. అది చల్లబరుస్తుంది వరకు వదిలివేయండి. తరువాత తెల్లని మచ్చలు కనిపించే ప్రదేశానికి వర్తించండి. సుమారు 10 నుండి 15 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి. బొప్పాయి కావలసినవి: బొప్పాయి పండ్లు కొన్ని ముక్కలు ఉపయోగ విధానం: బొప్పాయి పండ్లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. తెల్లటి మచ్చలు కనిపించే చోట ఈ ముక్కను మీ చర్మంపై రాయండి. సుమారు 15 నుండి 20 నిమిషాలు అలాగే ఉంచండి. 20 నిమిషాల తరువాత, మీరు దానిని కడగవచ్చు. మీరు 20 నిమిషాల తర్వాత కడిగేయవచ్చు. బదులుగా బొప్పాయి పేస్ట్ ఉపయోగించవచ్చు. ఆవ నూనె కావలసినవి: • 2-3 టేబుల్ స్పూన్లు ఆవ నూనె • చాలా తక్కువ పసుపు ఉపయోగ విధానం: ఒక గిన్నె తీసుకొని అందులో 3 టేబుల్ స్పూన్ల ఆవ నూనె ఉంచండి. అప్పుడు దీనికి కొద్దిగా పసుపు వేసి బాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని ప్రభావిత చర్మ ప్రాంతానికి అప్లై చేసి సుమారు 15 నిమిషాలు ఉంచండి. 15 నిమిషాల తరువాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. గంధపు పొడి కావలసినవి: 1 టేబుల్ స్పూన్ నువ్వుల పొడి • 1 టేబుల్ స్పూన్ తేనె ఉపయోగ విధానం: రెండు పదార్ధాలను బాగా కలపండి మరియు మందపాటి పేస్ట్ తయారు చేయండి. చర్మం ఉన్న ప్రాంతానికి మచ్చలతో రాయండి. 10 నిమిషాల తర్వాత సహజ నీటితో కడగాలి. వేప కావలసినవి: వేప ఆకుల పూర్తి పిడికిలి 1 టీస్పూన్ తేనె ఉపయోగ విధానం: కొన్ని వేప ఆకులను తీసుకొని చాలా మందపాటి పేస్ట్ గా చేసుకోండి.ఈ మందపాటి పాస్టీకి ఒక టీస్పూన్ తేనె వేసి బాగా కలపాలి.ఈ మిశ్రమాన్ని ప్రభావిత చర్మ ప్రాంతానికి అప్లై చేసి 20 నిముషాల పాటు అలాగే ఉంచండి. 20 నిమిషాల తర్వాత సాధారణ నీటితో శుభ్రం చేసుకోండి.టీ ట్రీ ఆయిల్ కావలసినవి: టీ ట్రీ ఆయిల్ 4-5 చుక్కలు 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ ఉపయోగ విధానం: టీ ట్రీ ఆయిల్ మరియు ఆలివ్ ఆయిల్ రెండింటినీ బాగా కలపండి. ఒక కాటన్ బాల్ తీసుకొని ఈ మిశ్రమంలో ముంచి తెల్లటి మచ్చలతో మీ చర్మానికి పూయండి. 15 నిముషాల పాటు అలాగే ఉంచండి. అలోవెర అలవిరా యొక్క శోథ నిరోధక లక్షణాలు చర్మంపై తెల్లని మచ్చలను తొలగించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. కావలసినవి: • 1 అలోవెర ఆకు ఉపయోగ విధానం: తాజా అలవిరా ఆకును కత్తిరించి దాని జెల్ ను తీయండి. మీకు చర్మం మరకలు ఉన్న ప్రదేశానికి తాజా అలవిరాను వర్తించండి. మరియు సుమారు 30 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత సహజ నీటితో శుభ్రం చేసుకోండి. మొత్తం తెల్లని మచ్చలను తగ్గించడానికి కొన్ని రకాల రసాయన మిశ్రమ సారాంశాలు మరియు లోషన్లను ఉపయోగించడం కంటే, ఎటువంటి దుష్ప్రభావాలను నివారించడానికి ఇలాంటి సహజ పద్ధతులను ఉపయోగించడం మంచిది. ఆ విధంగా మీరు మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవచ్చు.



# జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే 10 రకాల కూరగాయలు



జుట్టు సమస్యల విషయానికి వస్తే, జుట్టు రాలడం మరియు జుట్టు పెరుగుదల ఆగిపోవడం చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ సమస్యలలో ఒకటి. మన జుట్టు అందంగా కనబడటానికి సరైన సంరక్షణ మరియు పోషణ అవసరం. మీరు మీ జుట్టుకు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే తర్వాత జుట్టు రాలడం లేదా జుట్టు పల్చబడుతోందని ఫిర్యాదు చేస్తుంటారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో, మీరు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించాలి, అదృష్టవశాత్తూ, మీ జుట్టు సమస్యలను నివారించడానికి మీ వంటగదిలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి మీ జుట్టును తిరిగి పెరగడానికి మరియు జుట్టును నిగనిగలాడేలా చైతన్యం నింపడానికి సహాయపడతాయి. మేము మీ ఇంట్లో సులభంగా లభించే కూరగాయలు జుట్టు పెరుగుదలను ఏవిధంగా ప్రోత్సహిస్తాయో ఇప్పుడు చూద్దాం... మీ జుట్టు ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన విటమిన్లు మరియు పోషకాలు అవసరం మరియు ఈ కూరగాయలు మీ జుట్టుకు చాలా అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి, వీటిని జుట్టుకు వాడటం వల్ల ఒత్తైన జుట్టు, పొడవాటి మరియు బలమైన జుట్టును మీరు పొందుతారు ఇప్పుడు ఈ కూరగాయలను పరిశీలించి, జుట్టు పెరుగుదలను పెంచడానికి అవి ఎలా సహాయపడతాయో చూద్దాం... 1. ఆకుకూరలు ఆకుపచ్చ ఆకు కూరలు, ముఖ్యంగా బచ్చలికూర తినడానికి మన తల్లులు మనల్ని ఎలా సపోర్ట్ చేశారో గుర్తుందా?అవును, ఆకుకూరలు ఆరోగ్యానికి గొప్ప ప్రయోజనాలు అందిస్తాయి. బచ్చలికూరలో ఇనుము మరియు మెగ్నీషియం మరియు విటమిన్లు ఎ, సి మరియు డి వంటి ముఖ్యమైన పోషకాల గొప్ప మూలం ి సహాయపడతాయి. ఖనిజాలతో నిండి ఉంటుంది, మరియు దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించినప్పుడు జుట్టు పెరుగుదలను పెంచడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది . బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి గొప్ప యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది మరియు ఇది జుట్టు రాలడాన్ని తగ్గించడానికి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి తలలో కొల్లాజెన్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుం ద్ట పెరుగుదలను ప్రేరేపిస్తుందని నిరూపించబడింది. 3. గువ మ్మడికాయ గుమ్మడికాయలో ప్రోటీన్లు, విటమిన్లు సి మరియు ఇ ( నిండి ఉంటాయి మరియు జుట్టు పెంగు ద్లను ఉత్తేజపరిచే గొప్ప ఔషధం గా నిరూపి ంచబ డి ంది .

# మహీ భాయ్.. అంటూ రవీంద్ర జడేజా ఎమోషనల్ ట్వీట్.. వైరల్



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని పుట్టినరోజు నేటితోమిస్టర్ కూల్ 42వ వసంతంలో అడుగుపెడుతున్నాడు. ఈ సందర్భంగా ఈ రాంచి డైనమైట్‌కు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ రవీంద్ర జడేజా చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కాగా సీఎస్‌కే సారథి ధోనితో జడ్డూకు ప్రత్యేక అనుబంధం ఉన్న విషయం తెలిసిందే.జడేజా సీఎస్‌కేలో చేరిననాటి నుంచే ధోని పెద్దన్నలా అతడికి అండగా నిలిచాడు. గతేడాది కెప్టెన్సీ వదులుకుని జడ్డూను తన వారసుడిగా ప్రకటించి పగ్గాలు అప్పగించాడు. ఇందులో భాగంగా మొదటి రిటెన్షన్ ఆప్షన్ జడ్డూ ఉండాలని తన స్థానాన్ని త్యాగం చేశాడు.అయితే, అంతకుముందు సారథిగా అనుభవం లేని జడ్డూ కారణంగా సీఎస్‌కే ఐపీఎల్-2022లో దారుణంగా వైఫల్యం చెందింది. మధ్యలోనే జడ్డూ పగ్గాలు వదిలేయడంతో ధోని మళ్లీ నాయకుడై ముందుండి నడిపించాడు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చెన్నై జట్టు పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది.ఇదిలా ఉంటే.. అనూహ్య రీతిలో పుంజుకున్న ధోని సేన ఐపీఎల్-2023లో ఏకంగా చాంపియన్‌గా నిలిచింది. తద్వారా ఐదోసారి ట్రోఫీని ముద్దాడి చరిత్ర సృష్టించింది. ఇక రిజర్వ్ డే ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్లో ఫోర్ బాది సీఎస్‌కేను విజయతీరాలకు చేర్చిన జడ్డూను ధోని అభినందించిన తీరును అభిమానులు అంత తేలికగా మర్చిపోలేరు.ఆనంద భాష్పాలతో ధోనితీవ్ర భావోద్వేగానికి గురైన ధోని జడ్డూ ఎత్తుకుని విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నాడు. ఇద్దరి మధ్య విభేదాలు, జడ్డూకు ధోనికి పడట్లేదు అంటూ జరిగిన ప్రచారానికి ఒక్క దెబ్బతో ఫుల్‌స్టాప్ పెట్టాడు. ఇక టైటిల్ విజేతగా నిలిచిన తర్వాత జడ్డూ సైతం.. మహీ భాయ్ నీకోసం ఏమైనా చేస్తా అంటూ ప్రేమను చాటుకున్నాడు.తాజాగా ధోని బర్త్‌డేను పురస్కరించుకుని.."2009 నుంచి ఇప్పటి వరకు.. ఎప్పుడు కావాలంటే అప్పుడు నాకు ఎలాంటి అవసరం వచ్చినా.. సలహాలు, సూచనలు కావాలన్నా నేను మొదటగా సంప్రదించే వ్యక్తి( పుట్టినరోజు శుభాకాంక్షలు మహీ భాయ్. మళ్లీ నిన్ను త్వరలోనే ఎల్లో జెర్సీలో చూడాలి" అని ట్వీట్ చేసిన రవీంద్ర జడేజా చతీవబజూవఇబి జతచేశాడు. ప్రస్తుతం జడ్డూ ట్వీట్ లైకులు, షేర్లతో వైరల్‌గా మారింది.

# అందుకే విండీస్ టూర్‌కు ఎంపిక చేయలేదు.. ఐర్లాండ్‌కు వెళ్లే జట్టులో రింకూకు చోటు!



2023: వెస్టిండీస్‌తో టీ20 సిరీస్ నేపథ్యంలో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఫినిషర్ రింకూ సింగ్‌కు టీమిండియాలో కచ్చితంగా చోటు దక్కుతుందని అభిమానులు భావించారు.కానీ అనూహ్యంగా సెలక్టర్లు అతడికి మొండిచేయి చూపారు. అదే సమయంలో ముంబై ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మ, రాజస్తాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వి జైశ్వాల్‌లు భారత జట్టులో స్థానం సంపాదించారు.ఐపీఎల్-2023లో మెరుగైన ప్రదర్శనతో విండీస్ టూర్‌కు ఎంపికయ్యారు. ఈ మేరకు కొత్తగా ఈ ఇద్దరికీ చోటిస్తూ మొత్తంగా 15 మంది సభ్యులతో కూడిన జట్టును కొత్త చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలోరింకూ సింగ్‌కు అన్యాయం జరిగిందంటూఅతడి ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా అంటూ సెలక్టర్ల తీరును విమర్శించారు.ఇదిలా ఉంటే.. వెస్టిండీస్ పర్యటనకు రింకూను ఎంపిక చేయకపోవడానికి గల కారణాన్ని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ఐపీఎల్‌లో సత్తా చాటిన రింకూ సహా ఇతర యువ ఆటగాళ్లు ఐర్లాండ్ పర్యటనకు వెళ్తారు.నిజానికి ఒకేచోట.. ఒకేసారి అందరినీ ఆడించడం కుదరదు కాబట్టే కొంతమందికి వెస్టిండీస్‌కు వెళ్లే జట్టులో చోటు దక్కలేదు. వాళ్లు ఐర్లాండ్ టూర్‌కు తప్పకుండా వెళ్లే అవకాశం ఉంది" అని సదరు అధికారి తెలిపారు. టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ సహా రింకూ సింగ్ తదితరులు ఐరిష్ జట్టుతో తలపడే టీమిండియాకు ఎంపికవుతారనే సంకేతాలు ఇచ్చారు.కరేబియన్ దీవిలో వాళ్లంతాకాగా జూలై 12- ఆగష్టు 13 వరకు టీమిండియా వెస్టిండీస్ పర్యటనలో గడుపనుంది. టెస్టు సిరీస్‌తో ఈ టూర్ ఆరంభం కానుండగా ఇప్పటికే ఆటగాళ్లంతా కరేబియన్ దీవికి చేరుకుని ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఇక టెస్టు, వన్డే సిరీస్‌లు ముగిసిన తర్వాత ఆగష్టు 4- ఆగష్టు 13 వరకు టీమిండియా- విండీస్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరుగునుంది.ఈ క్రమంలో హార్దిక్ పాండ్యా సారథ్యంలోని 15 మంది సభ్యుల జట్టు ఇందులో పాల్గొననుంది. ఈ టీమ్‌లో టాపార్డర్‌లో ఇషాన్ కిషన్, శుబ్‌మన్ గిల్.. వీరికి బ్యాకప్‌గా యశస్వి జైశ్వాల్, మిడిలార్డర్‌లో సూర్యకుమార్ యాదవ్‌తో పాటు సంజూ శాంసన్, తిలక్ వర్మలకు చోటు దక్కింది.ఆ తర్వాత ఐర్లాండ్ పర్యటనలోఇక ఆల్‌రౌండర్ల కోటాలో హార్దిక్ పాండ్యా(పేస్), అక్షర్ పటేల్(స్పిన్) ఉండగా.. యజ్వేంద్ర చహల్, కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయి స్పిన్ విభాగంలో చోటు సంపాదించారు. ఆవేశ్ ఖాన్, అర్ష్‌దీప్ సింగ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్ కుమార్‌లతో కూడిన పేస్ దళాన్ని సెలక్టర్లు ఎంపిక చేశారు. కాగా విండీస్ పర్యటన తర్వాత ఆగష్టు 18- 23 మధ్య భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అక్కడ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది.

# యాషెస్ సిరీస్ అంటే మార్ష్‌కు పూనకం వస్తుంది.. చెలరేగిపోతాడు..!



యాషెస్ సిరీస్-2023లో భాగంగా లీడ్స్ వేదికగా నిన్న (జులై 6) మొదలైన మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఆసీస్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ మెరుపు సెంచరీతో కదం తొక్కిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్.. మార్ష్ సూపర్ సెంచరీతో ఆదుకోవడంతో తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌటైంది. దాదాపు నాలుగేళ్ల తర్వాత టెస్ట్‌ల్లోకి రీఎంట్రీ ఇచ్చిన మార్ష్ వచ్చీ రాగానే సెంచరీతో విరుచుకుపడి ఆస్ట్రేలియాను ఆదుకున్నాడు.ఈ ఇన్నింగ్స్‌లో 118 బంతులను ఎదుర్కొన్న మార్ష్.. 17 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 118 పరుగులు చేశాడు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో మార్ష్ మినహా మిగతావారెవ్వరూ కనీస పరుగులు కూడా చేయలేకపోయారు. ట్రవిస్ హెడ్ (39), స్టీవ్ స్మిత్ (22), లబూషేన్ (21), ఉస్మాన్ ఖ్వాజా (13), టాడ్ మర్ఫీ (13) రెండంకెల స్కోర్లు చేయగా.. మిగతా వారు సింగిల్ డిజిల్ స్కోర్లకే పరిమితమయ్యారు.ఆసీస్ ఇన్నింగ్స్‌ను మార్క్ వుడ్ (5/34) నిలువునా కూల్చాడు. మార్క్ వుడ్ సైతం? దాదాపు ఏడాది తర్వాత టెస్ట్‌ల్లోకి రీఎంట్రీ ఇచ్చి, చెలరేగిపోయాడు. అతనికి క్రిస్ వోక్స్ (3/73), స్టువర్ట్ బ్రాడ్ (2/58) సహకరించడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు చాపచుట్టేసింది. అనంతరం తొలి రోజే తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్‌ను పాట్ కమిన్స్ (2/28), మార్ష్ (1/9) దెబ్బకొట్టారు. ఫలితంగా ఇంగ్లండ్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది. ఆ జట్టు ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 195 పరుగులు వెనుకపడి ఉంది. రూట్ (19), బెయిర్‌స్టో (1) క్రీజ్‌లో ఉన్నారు.దాదాపు నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టెస్ట్‌ల్లోకి రీఎంట్రీ ఇ?చ్చిన మార్ష్‌కు యాషెస్ సిరీస్ అంటే పూనకం వస్తుంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో అతనికి మంచి రికార్డు ఉంది. యాషెస్‌లో అతను ఆడిన చివరి 7 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 3 సెంచరీలు (118, 24, 17, 101, 29×, 9, 181) చేశాడు. 33 టెస్ట్‌ల కెరీర్‌లో తాను సాధించిన 3 శతకాలు యాషెస్‌లో సాధించినవే కావడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న మూడో టెస్ట్‌లో సెంచరీతో కదం తొక్కిన మార్ష్.. బౌలింగ్‌లోనూ సత్తా చాటాడు. తొలి రోజు తాను వేసిన 3 ఓవర్లలో కేవలం 9 పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన జాక్ క్రాలే (33) వికెట్ పడగొట్టాడు.

# ఇండియా-పాక్ మ్యాచ్‌కు అంత హైప్ అవసరం లేదు..!




వన్డే వరల్డ్‌కప్-2023లో టీమిండియాతో మ్యాచ్‌పై పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ఆసక్తికర (అతి) వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్‌కప్ అంటే కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే కాదని, టీమిండియాతో తాము ఆడబోయే మ్యాచ్‌కు అంత హైప్ అవసరం లేదని, మెగా టోర్నీలో తాము ఆడబోయే 9 మ్యాచ్‌లూ తమకు ముఖ్యమేనని అన్నాడు.వరల్డ్‌కప్‌లో తమ ఫోకస్ ఒక్క జట్టుపై మాత్రమే ఉండదని, తామాడిన అన్ని మ్యాచ్‌ల్లో గెలవడమే తమ లక్ష్యమని తెలిపాడు.కేవలం ఇండియాపై గెలిస్తే తాము వరల్డ్‌కప్ గెలిచినట్లు కాదని, మొత్తం 11 మ్యాచ్‌ల్లో (9 తొలి దశ మ్యాచ్‌లు, సెమీఫైనల్, ఫైనల్) గెలిస్తేనే జగజ్జేతలమవుతామని పేర్కొన్నాడు. శ్రీలంకతో త్వరలో (జులై 16 నుంచి) ప్రారంభం కాబోయే టెస్ట్ సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ పాక్ కెప్టెన్ ఈ వ్యాఖ్యలు చేశాడు.కాగా, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా అక్టోబర్ 15న భారత్-పాక్ మ్యాచ్ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌కు ముందు పాక్.. నెదర్లాండ్స్, శ్రీలంకలతో అక్టోబర్ 6, 12 తేదీల్లో హైదరాబాద్‌లో ఆడుతుంది. అనంతరం అక్టోబర్ 20న బెంగళూరు వేదికగా ఆస్ట్రేలియాతో, చెన్నై వేదికగా 23న ఆఫ్ఘనిస్తాన్‌తో, అదే చెన్నై వేదికగా 27న సౌతాఫ్రికాతో, కోల్‌కతా వేదికగా 31న బంగ్లాదేశ్‌తో, బెంగళూరు వేదికగా నవంబర్ 4న న్యూజిలాండ్‌తో, కోల్‌కతా వేదికగా నవంబర్ 12న ఇంగ్లండ్‌తో పాక్ తమ తొలి దశ మ్యాచ్‌లు ఆడుతుంది.

# మాహీ మ్యాజిక్ 7.. ఆచరించండి... అదరగొట్టేయండి!

మహేంద్ర సింగ్ ధోనీ... ఇది మూడు పదాల పేరు మాత్రమే కాదు అంతకుమించి. ఆటతీరుతో, వ్యక్తిత్వశైలితో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు, నిలుస్తున్నాడు, నిలుస్తాడు కూడా.మిస్టర్ కూల్‌గా అభిమానుల మనసులో పర్మినెంట్ ప్లేస్ సంపాదించుకున్న మాహీ... పుట్టిన రోజు (ఊఃఆ ఆష్త్రనీనితి) నేడు. ఈ నేపథ్యంలో మహేంద్ర సింగ్ ధోనీ లైఫ్ నుంచి ఓ ఏడు ఆసక్తికర అంశాలు తెలుసుకుందామా..నడిచే వాడిని సైనికుడు అంటే నడిపించేవాడిని నాయకుడు అంటారు. అలాంటి వ్యక్తి ధోనీ. ఎంతోమంది దిగ్గజ కెప్టెన్లకు వీలుకాని రీతిలో భారత జట్టుకు రెండు ప్రపంచకప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడంటే ఆ నాయకత్వం గొప్పతనం తెలుస్తుంది. మీరు ఆడండి.. మీ వెనుక అండగా నేనుంటా అంటూ ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను గెలిపించాడు. సీఎస్కే బ్యాటింగ్ ఆర్డర్‌లో ఆఖరులో బ్యాటింగ్‌కు రావడం వెనుక ఎవరు ఎన్నైనా అనొచ్చు, ధోనీపై ఎన్ని జోకులైనా చెప్పొచ్చు. కానీ నేనున్నా.. మీరు ఆడండి అని యంగ్ ప్లేయర్లకు మాహీ ఇచ్చిన భరోసా ఎంతటి ఫలితం ఇచ్చిందో చూశాం కదా.ఏజ్ ఈజ్ ఏ నంబర్.. ధోనీని గ్రౌండ్‌లో చూసినవాళ్లు కచ్చితంగా ఈ మాట అంటారు. కుర్ర ప్లేయర్లతో పోటీపడి మరీ షాట్లు కొట్టడమే కాదు, వికెట్ల మధ్య పరుగు కూడా పెడుతుంటాడు. గతంలో చాలా సందర్భాల్లో చేసి చూపించాడు. ఆ వీడియోలు వైరల్ కూడా అయ్యాయి. ఇప్పుడు అలాంటి ధోనిని మీకు 44 వచ్చాయి కదా అంటే.. 'అవును అయితే' అని అంటాడు. దీనికి ఉదాహరణ మొన్నటి ఐపీఎల్‌లో చేసిన జెట్ స్పీడ్ స్టంపౌట్.. ఎవరిదో ఆ వికెట్ గుర్తుందా? ఇంకెవరిది మన శుబ్‌మన్ గిల్‌ది.క్రికెటర్లు ఎప్పుడూ టూర్లు, ప్రాక్టీస్‌లు అంటూ బిజీగా ఉంటారు. ప్రస్తుతం బీసీసీఐ ప్లాన్స్ చూస్తుంటే ఒక నెల రోజుల గ్యాప్ దొరకడం గగనం అయిపోయింది. ఇలాంటి సమయంలోనూ ఫ్యామిలీతో గడపడానికి ధోనీ పక్కా ప్లాన్స్ వేసుకునేవాడు. టీమిండియాకు బిజీగా ఆడుతున్న సమయంలో ఖాళీ రోజులను పక్కాగా ఆర్గనైజ్ చేసుకునేవాడు. ఇప్పుడు కేవలం ఐపీఎల్‌కు మాత్రమే ఆడుతుండటంతో వీలైనంతసేపు ఫ్యామిలీకే కేటాయిస్తున్నాడు. ఐపీఎల్ మ్యాచ్‌ల్లో ఫ్యామిలీకి ధోనీ ఇస్తున్న సపోర్టు కూడా మనం చూస్తున్నాం.ధోనీ ఉంటే.. ఆ జట్టులో యువ ఆటగాళ్లకు పండగే అని చెప్పాలి. ఎలా బౌలింగ్ వేయాలి అనేది ఎవరైనా చెబుతారు, అయితే ఎలా బౌలింగ్ వేయకూడదు అని చెప్పేవాళు చాలా తక్కువమంది. ఆ పని ధోనీ చేస్తాడు. అది కూడా ఇంట్లో మన పెద్దన్న మనకు చెప్పినట్లుగా.. అవసరమైతే కాస్త కరువుగా కూడా చెబుతాడు. ఈ పెద్దన్న పాత్రను ఇన్నాళ్లూ టీమిండియాలో చేసిన మాహీ.. ఇప్పుడు చెన్నై టీమ్‌లో 'తలా'గా చేస్తున్నాడు. తుషార్ దేశ్‌పాండే, మహీషా పతిరాన లాంటి వాళ్లకు పెద్దన్నగా మారి వాళ్లను ముందుకు నడిపిస్తున్నాడు. ఆ మాటకొస్తే ప్రతి టీమ్‌లో ఉన్న కుర్రాళ్లకు మ్యాచ్ తర్వాత పెద్దన్న అయిపోతుంటాడు. యువ ఆటగాళ్లకు మెలకువలు చెబుతుంటాడు. ఈ ఐపీఎల్‌లోనే ధోనీ.. కాస్త కరువుగా 'బౌలింగ్‌లో మార్పు రాకపోతే వేరే కెప్టెన్ వస్తాడు' అని అన్న విషయం తెలిసిందే.ఏదైనా విషయంలో నిర్ణయం తీసుకోవడం కాదు.. సరైన సమయంలో ప్లాన్ చేయడం ముఖ్యం అంటారు. ఆ గుణం ధోనీలా చాలా ఉంది. ఎప్పుడు జట్టులోకి రావాలి అనేది ఆయన చేతిలో లేదు కాబట్టి.. ఎన్నో ప్రయాసలకోర్చి వచ్చాడు. కానీ జట్టు నుండి తప్పుకోవడంలో మాత్రం ఆలోచించి సరైన సమయంలో నిర్ణయం తీసుకున్నాడు. జట్టుకు భారం అవుతున్నాడు అనే మాట రాకుండా జాగ్రత్తపడ్డాడు. ఇప్పుడు చెన్నై సూపర్ కింగ్స్ విషయంలోనూ అదే చేస్తాడు అంటున్నారు. అయితే వెళ్లిపోతూ టీమ్ ఇండియాకు మంచి కెప్టెన్‌ను ఇచ్చినట్లు.. చెన్నైకి ఎవరినిస్తాడో చూడాలి.ధోనీ డైరీ రాస్తాడో లేదో తెలియదు కానీ.. ఒకవేళ రాస్తుంటే అందులో 'వల్ల కాదు', 'కుదరదు', 'అవకాశం లేదు' లాంటి మాటలు కచ్చితంగా ఉండవు అని చెప్పొచ్చు. ఒకరు 'నువ్వు చేయలేవు' అని అంటే.. కచ్చితంగా అది చేసి చూపిస్తాడు. కావాలంటే చూడండి 'డాడీస్ ఆర్మీ' అంటూ అందరూ ఎగతాళి చేసిన చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదు సార్లు టోర్నీ విజేతగా నిలిపాడు. గత ఐపీఎల్‌లో పాయింట్ల పట్టికలో టాప్ 4కి కూడా రావడానికి ఇబ్బందిపడిన చెన్నైని.. ఈసారి కప్ గెలిచేలా చేశాడు. కపిల్ తర్వాత ఎవరూ భారత్‌కు ప్రపంచకప్ తీసుకొచ్చేలా లేరు అంటే.. నేనున్నా అంటూ చేసి చూపించాడు. ఇంకా ఆడాలి అని అతడు సంకల్పం తీసుకుంటే వచ్చే ఏడాది ఐపీఎల్‌లోనూ ధోనీ మ్యాజిక్ చూసే అవకాశం ఉంది.ఇక ఆఖరిగా చెప్పుకోవాల్సింది మాహీ ట్రేడ్ మార్క్ క్వాలిటీ.. కూల్ అండ్ కంపోజ్డ్. 'ధోనీ గురించి రాయండి?' అని ఎవరినైనా అడిగితే.. తొలుత 'మిస్టర్ కూల్' అంటూ ప్రారంభిస్తారు. ఎందుకంటే ఆ పేరు అంతలా మారింది మహేంద్రుడికి. మైదానంలో యుద్ధం రేంజిలో మ్యాచ్ జరుగుతున్నా.. ఎక్కడా ముఖంలో టెన్షన్ కనిపించనివ్వడు. నాయకుడే కంట్రోల్ తప్పితే టీమ్ ఇంకా టెన్షన్‌లో పడుతుంది

# టీమిండియా నుంచి ఉద్వాసన.. కసితో శతక్కొట్టిన పుజారా

దులీప్ ట్రోఫీ-2023 తొలి సెమీఫైనల్లో టీమిండియా నయా వాల్ చతేశ్వర్ పుజారా సెంచరీతో కదంతొక్కాడు. టీమిండియా నుంచి ఉద్వాసనకు గురయ్యానన్న కసితో ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేసిన పుజారా..తన అనుభవాన్నంత రంగరించి ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో తన 60వ శతకాన్ని నమోదు చేశాడు. సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో వెస్ట్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పుజారా.. 13 బౌండరీల సహకారంతో సెంచరీ పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో పుజారాకు మరో ఎండ్ నుం?చి సహకారం లేనప్పటికీ.. ఒంటిపోరాటం చేసి, తన జట్టుకు 300 పరుగులకు పైగా లీడ్‌ను అందించాడు.ఈ ఇన్నింగ్స్‌లో నోటెడ్ క్రికెటర్లు సర్ఫరాజ్ ఖాన్ (6), పృథ్వీ షా (25) విఫలం కాగా.. టీమిండియా చిచ్చరపిడుగు సూర్యకుమార్ యాదవ్ (58 బంతుల్లో 52; 8 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధసెంచరీతో రాణించాడు.అంతకుముందు వెస్ట్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 220 పరుగులకు ఆలౌటైంది. శివమ్ మావి (6/43) వెస్ట్ జోన్ పతనాన్ని శాశించాడు. ఆవేశ్ ఖాన్, యశ్ ఠాకూర్, సౌరభ్ కుమార్, సరాన్ష్ జైన్ తలో వికెట్ పడగొట్టారు. వెస్ట్ జోన్ బ్యాటర్లలో అతీత్ సేథ్ (74) టాప్ స్కోరర్‌గా నిలువగా.. పృథ్వీ షా (26), పుజారా (28) ఓ మోస్తరు స్కోర్లకే పరిమితమయ్యారు. సూర్యకుమార్ యాదవ్ (7), సర్ఫరాజ్ ఖాన్ (0) నిరాశపరిచారు.ఆతర్వాత బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్ జోన్.. నగ్వస్వల్లా (5/74), అతీత్ సేథ్ (3/27), చింతన్ గజా (2/25) ధాటికి 128 పరుగులకే కుప్పకూలింది. ఐపీఎల్ హీరో రింకూ సింగ్ (48) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా, ఇటీవల వెస్టిండీస్ టూర్ కోసం ప్రకటించిన భారత టెస్ట్ జట్టులో పుజారాకు చోటు దక్కని విషయం తెలిసిందే.




# జగపతి బాబు మూడో ఇన్నింగ్స్ ఇది!



ఫ్యామిలీ స్టార్ గా ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన జగపతిబాబు జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. కుటుంబ కథా చిత్రాలంటే అందులో హీరో! జగపతినో..శ్రీకాంత్ అవ్వాలి! తప్ప మరో స్టార్ కి ఛాన్స్ లేనంతగా ఇద్దరు ఫేమస్ అయ్యారు. ఆ తర్వాత ఇద్దరు ప్రతినాయకుడిగా..క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త టర్నింగ్ తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు ఆ రకమైన పాత్రలే ఎక్కువగా పోషిస్తున్నారు. అందులో జగపతి బాబు కెరీర్ ఇంకాస్త బిజీగా ఉందని చెప్పాలి.ప్రతినాయకుడి పాత్రలు ఎక్కువగా పోషిస్తున్నారు. విలన్ ఇమేజ్ ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. అప్పటి నుంచి జగపతి సెకెండ్ ఇన్నింగ్స్ దేదీప్యమానంగా సాగిపోతుంది. అలాగని వాటికే పరిమితమవ్వలేదు.ప్రధాన పాత్రల్లో నటించే అవకాశం వస్తే వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. తాజాగా 'రుద్రంగి' అనే ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలో ఆయన పాత్ర గురించి చెబుతూ కెరీర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. ఆవేంటో ఆయన మాటల్లోనే..'లెజెండ్ నా కెరీర్ కి రెండో ఇన్నింగ్స్ అని అందరూ అన్నారు. అయితే ఈ 'రుద్రంగి' నా కెరీర్ కి మూడవ ఇన్నింగ్స్ లాంటింది. ఇలా అనడానికి ఓ ప్రత్యేకమైన కారణం ఉంది. ఈ పాత్రలో చాలా దమ్ము ఉంది. శక్తివంతమైన రోల్ ఇది. అందుకే మూడవ ఇన్నింగ్స్ అన్నా. ఇలాంటి వాటిని ఇకపై అలాగే పిలుస్తాను. చాలా ఆకలి మీద ఉన్నప్పుడు..మంచి పాత్రలు చేయాలనుకున్నప్పుడు నాకు ఇలాంటి అవకాశం 'రుద్రంగి' ద్వారా కల్గింది.ఎంతో ఇష్టపడి చేసిన చిత్రమిది. డైరెక్టర్ దీన్ని 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' స్థాయిలో తెరకెక్కించాడు. ప్రేమకి.. వాంఛకి మధ్య జరిగేఓ యధార్ధ గాధ ఇది అని అన్నారు. మొత్తానికి ఈ సినిమాపై జగపతి బాబా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారని తెలుస్తోంది. 'లెజెండ్' లో జగ్గుభాయ్ రోల్ తర్వాత కొన్ని సినిమాల్లో కొన్ని శక్తివంతమైన పాత్రలు పోషించారుకానీ ఏనాడు వాటి గురించి పెద్దగా ఫోకస్ చేయలేదు. 'రుద్రంగి'లో మెయిన్ లీడ్ కావడంతో! జగపతి బాబు లో ఉన్న కొన్ని రకాల కోరికలు ఈ సినిమా ద్వారా తీరుత్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పాత్రలన్నీ జగ్గుభాయ్ కెరీర్ లో ఇకపై మూడవ ఇన్నింగ్స్ గానే భావిస్తారు.

# సౌత్ లో ఎంట్రీ ఇస్తోన్న కపూర్ వారసురాలు!




బాలీవుడ్ అంతా ఇప్పుడు టాలీవుడ్ వైపు తొంగి చూస్తోన్న సంగతి తెలిసిందే. అందులోనూ హీరోయిన్లు పిలుపొస్తే ఎగిరెల్లిపోదామని సిద్దంగా ఉన్నారు. దీపికా పదుకొణే..జాన్వీకపూర్..అలియాభట్..కియారా అద్వాణీ ఎంట్రీ ఇవ్వడంతో! మిగతా భామల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఛాన్స్ రావాలేగానీ! హీరోతో ఇమేజ్ తో పనిలేకుండా పనిచేయడానికి సిద్దంగా ఉన్నారు. తెలుగు సినిమాకి పాన్ ఇండియాలో ఏర్పడిన క్రేజ్ తోనే ఇదంతా సాధ్యమైంది.ఈ నేపథ్యంలో తాజాగా కపూర్ వారసురాలు సౌత్ ఎంట్రీకి రెడీ అయింది. సంజయ్ కపూర్..మహీప్ కపూర్ కుమార్తె షానయా కపూర్ మాలీవుడ్లో ఎంట్రీ ఇస్తుంది. మోహన్ లాల్ ప్రధాన పాత్ర పోషిస్తోన్న 'వృషభ' సినిమాతో ఎంట్రీ ఇస్తోంది.ఇందులో షానయా పాత్ర పవర్ ఫుల్ గా ఉంటుందిట. తండ్రీ-కుమారుడి మధ్య ఉండే ప్రేమ ద్వేషం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీన్నీ పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ ఈనెలలోనే ప్రారంభం కానుంది. దీంతో షానయ కపూర్ దక్షిణాది పరిశ్రమలో డెబ్యూ కన్ఫమ్ అయినట్లు చెప్పొచ్చు. ఈ భామ కరణ్ జోహార్ సినిమాతో బాలీవుడ్ కి పరిచయమైంది. కానీ అక్కడింకా బిజీ నటి కాలేదు. తల్లిదండ్రుల సహకారం ఉన్న షానయా ఇంకా కెరీర్ ఆరంభ దశలోనే కనిపిస్తుంది. వృత్తిగత విషయాలకన్నా అమ్మడి పేరు తరుచూ ఎఫైర్ల విషయంలో వినిపిస్తుంది.తాజాగా సౌత్ ఎంట్రీ ఖరారైన నేపథ్యంలో ఇకపై నైనా కెరీర్ పై సీరియస్ గా ఉండే ఛాన్స్ ఉంది. తొటి నటులంతా తెలుగు సినిమాల్లో సత్తా చాటుతోన్న సంగతి తెలిసిందే. జాన్వీకపూర్.. దిశా పటానీ లాంటి భామలు దూసుకుపోతున్న వైనం కనిపిస్తూనే ఉంది.కొత్త భామలు సైతం అంతే ఉత్సాహంతో సత్తా చాటడానికి రెడీ అవుతున్నారు. అనీల్ కపూర్ వారసురాలు సోనమ్ కపూర్ కూడా ఇటీవలే మళ్లీ బాలీవుడ్ కి కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. పెళ్లి..పిల్లల తర్వాత అమ్మడు కొంత గ్యాప్ తీసుకుంది. కంబ్యాక్ నేపథ్యంలో తెలుగు సినిమాలపై దృష్టి పెడుతుందని ప్రచారం సాగుతోంది.

# 'సలార్' ఆయన పెద్ద పాజిటివ్ ఎలిమెంట్..!




కేజీఎఫ్ లో అనంత్ నాత్.. ప్రకాష్ రాజ్ లు కనిపించింది కొన్ని నిమిషాలు అయినా కూడా వారి పాత్రలు ఎంత పవర్ ఫుల్ గా ఉంటాయో అందరికి తెల్సిందే. ప్రస్తుతం కేజీఎఫ్ మేకర్ ప్రశాంత్ నీల్ 'సలార్' సినిమాను చేస్తున్నాడు. కేజీఎఫ్ మాదిరిగానే సలార్ కూడా రెండు పార్ట్ లుగా రాబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది.సలార్ 1 టీజర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్ లో సీనియర్ నటుడు టిను ఆనంద్ ఎక్కువ స్క్రీన్ స్పేస్ ను దక్కించుకున్నాడు. అంతే కాకుండా ఆయన డైలాగ్ కూడా టీజర్ స్థాయిని పెంచేసింది అనడంలో సందేహం లేదు. హీరో పాత్రను ఎలివేట్ చేయడం కోసం టిను ఆనంద్ తో చెప్పించిన డైనోసర్ డైలాగ్ అదిరి పోయింది.ఆ డైలాగ్ ఆయన కాకుండా మరెవ్వరు చెప్పినా కూడా అంత స్ట్రాంగ్ గా ఉండేది కాదు అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో టిను ఆనంద్ గురించి సోషల్ మీడియాలో.. ఇంటర్నెట్ లో తెగ వెతికేస్తున్నారు. టిను ఆనంద్ గతంలో తెలుగు లో పలు సినిమాల్లో కనిపించాడు.ముఖ్యంగా బాలయ్య నటించిన 'ఆదిత్య 369' సినిమా తో పాటు చిరంజీవి నటించిన 'అంజి' సినిమాల్లో కీలక పాత్రల్లో నటించాడు. ఆ తర్వాత సాహో.. సీతా రామం సినిమాల్లో కూడా కనిపించాడు. టిను ఆనంద్ కేవలం నటుడు మాత్రమే కాకుండా ఒక మంచి రచయిత ఇంకా దర్శకుడు అంటూ పలు సినిమాలతో నిరూపించుకున్నాడు.దర్శకత్వం మానేసి రెండు పదుల సంవత్సరాలు అవుతుంది. కానీ నటుడిగా మాత్రం ఈ వయసులో కూడా వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు.






# సుశాంత్ సింగ్ ఆశపడిన పాత్రలో మరో స్టార్!




బాలీవుడ్ యువ నటుడు సుషాంత్ సింగ్ మరణం అభిమానుల్ని ఎంతగా కలచి వేసిందో చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన సుషాత్ సరిగ్గా పెద్ద స్టార్ గా ఎదుగుతోన్న సమయంలోనే అకాల మరణం ఎంతగానో బాధించింది. ఇక పరిశ్రమలో సుశాంత్ పెద్ద స్టార్ అవ్వాలని కలలు కనేవాడు.ఆ దిశగా ఓ పక్కా ప్రణాళికతో జర్నీ సాగిస్తున్నాడు. తనకంటూ కొన్ని ప్రత్యేకమైన సినిమాలు చేయాలని ఉండేది. అలాంటి సినిమాల్లో మురలీకాంత్ పేట్కర్ జీవితకథ ఒకటి. ఆర్మీలో అనుభవజ్ఞుడైనా క్రీడల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కున్నారు ఈయన.అందుకు రాజకీయ కారణాలు సహా చాలానే ఉన్నాయి. ఎదిగే క్రమంలో ఆయన ఎంతగా శ్రమించేవారు? అన్నది నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం. అలాంటి వ్యక్తి జీవిత కథలో నటించాలని సుషాంత్ ఎప్పుడూ ఆశపడేవారు. ఓ సందర్భంలో తన కథలో నటించడాలని పబ్లిక్ గానే చెప్పాడు.అయితే ఆ కల నెరవేరకుండానే అస్తమయం అయ్యాడు. ఇప్పుడా లెజెండ్ బయోపిక్ లో నటించే అవకాశం మరో యువ నటుడు కార్తీక్ ఆర్యన్ అందుకున్నాడు.'చందు చాంపియన్ 'టైటిల్ తో ఈ చిత్రాన్ని కబీర్ ఖాన్ తెరకెక్కిస్తున్నారు. ఈ పాత్ర కోసం ఆర్యన్ ఖాన్ ని ప్రత్యేకంగా సన్నదం చేసినట్లు తెలుస్తోంది. క్రీడల్లో ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నాడుట. ట్రైనింగ్ సమయంలో మురళీ పేట్కర్ ఎలా ఉండేవారు? అతని శిక్షణ ఎలా ఉండేది? రోజుకు ఎన్ని గంటలకు కష్టపడేవారు? ఆయనలో కమిట్ మెంట్ లెవల్స్ ఎలా ఉండేవి? వంటి అంశాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేసి ఆర్యన్ ట్రైనింగ్ అయినట్లు చెబుతున్నారు.ఇందులో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది. దీనిలో భాగంగా ఇప్పటికే చాలా మంది భామల్ని పరిశీలించారు. తుదిగా శ్రద్దాకపూర్ ని తీసుకునే అవకాశం ఉందని వినిపిస్తుంది. ఈసినిమాకి సంబంధించి అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది జూన్ 14న రిలీజ్ చేయనున్నారు.

# వైట్ డ్రెస్ లో ఏంజెల్ మాదిరి



హాట్ బ్యూటీ పూజా హెగ్డే కెరీర్ లో ప్రస్తుతం కాస్త గడ్డు కాలం ఎదుర్కొంటోంది. ఈమె చేతిలో ఉన్న ఒక్కగానొక్క మూవీ గుంటూరు కారం కూడా చేజారిన విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు ఏవీ లేవు. ప్రస్తుతం ఒక హిందీ సినిమాకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి.ఈ ఏడాది కాస్త స్లో గా ఉన్నా కూడా ముందు ముందు పూజా హెగ్డే కచ్చితంగా తిరిగి పుంజుకుని తన స్థాయిని నిలుపుకుంటుంది అభిమానులు నమ్మకంతో ఉన్నారు. సోషల్ మీడియాలో పూజా హెగ్డే అందాల ఆరబోత కంటిన్యూ అవుతోంది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ గతంలో ఎన్నో సార్లు నిరూపితం అయ్యింది.పూజా హెగ్డే మరోసారి తన అందాల ఫోటో షూట్ ను షేర్ చేసింది. వైట్ డ్రెస్ లో ఏంజెల్ మాదిరిగా కన్నుల విందు చేస్తూ పూజా హెగ్డే ఈ ఫోటోను షేర్ చేసింది. పూజా హెగ్డే ఏంజెల్ లుక్ అంటూ అభిమానులు

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు మంత్రాలయం వాస్తవ్యులు విరాళం.



కౌతాళం జూలై 7 విభారె న్యూస్.శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు మంత్రాలయం వాస్తవ్యులు మురారి ప్రహ్లాదయ్య శెట్టి, కుటుంబ సభ్యులు రు.50,000/- ను విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రము,లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్,శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## లాడ్జ్ లో ప్రేమ జంట ఆత్మహత్య .



ఆదోని జూలై 7 విభారె న్యూస్.పట్టణంలోని శ్రీనివాస్ భవన్ లాడ్జ్ లో రూమ్ నెంబర్ 309లో ఒకరు పురుగుల మందు తాగి, ఇంకొకరు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.వివరాల మేరకు అబ్బాయి ఎమ్మిగనూరు పట్టణానికి, అమ్మాయి చిత్తూరు పట్టణానికి చెందిన వారిగా ప్రాథమిక సమాచారం. పూర్తి వివరాలు విచారణ తరువాత తెలుపుతామని ఆదోని 2టౌన్ సిఐ శ్రీనివాస్ నాయక్ తెలిపారు.

## రైతు పండించిన ప్రతి పంటను రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేయాలి

ఆంప్ర రైతు సంఘంజిల్లా కో కన్వీనర్ జి . సోమన్న

నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లాలో వ్యవసాయ రంగానికి పెట్టింది పేరు దీన్ని ఆసరా చేసుకుని నకిలి విత్తనాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నా దళారుల నుండి రైతులను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసిన సందర్భాలలో జిల్లా కలెక్టర్ గారే స్వయంగా పర్యటించి వ్యవసాయ అధికారిని కూడా సస్పెండ్ చేయడం జరిగిందని అలాగే ఒకవ్యవసాయాధికారి తప్పుడు సమాచారం మేరకు మూడు గ్రామాల ప్రజలకు రావలసిన పంట నష్టపరిహారం అందక కలెక్టర్ గారి కార్యాలయము దగ్గర ఆందోళన చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించి మండల గ్రామస్థాయిలో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. తెలంగాణ కర్ణాటకలో నకిలీ విత్తనాలు దొరికితే అందులో నంద్యాల జిల్లా పేరు రావడం సిగ్గుచేటు ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు సోద్యం చూడకుండా చర్యలుచేపట్టాలిని తెలంగాణ తరహాలో వ్యవసాయ సాయం 10,000 రూపాయలు ఇవ్వాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలి. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలి. వ్యవసాయ పంపుసెట్లకు మోటర్లు బిగించే ఆలోచన విరామించుకొని రైతులకు ఉచిత విద్యుత్తును అందించాలి. కేరళ తరహాలో రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలలో 90 శాతం సబ్సిడీతో అందించాలి. కేరళ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడారైతులకు ఉపశమన చట్టం అమలు చేయాలన్నారు వ్యవసాయ అధికారులకు ప్రభుత్వాలు గుర్తించాలని కోరారు. .



# 12న జరిగే మంత్రివర్గంలో ఉద్యోగాల భర్తీపై చర్చించాలి




ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

ఎన్ లెనిన్ బాబు ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

కర్నూలు, జులై 7విభారె న్యూస్ :ఈనెల 12వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీపై చర్చించి ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేసి వాటిని వెంటనే భర్తీ ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్టంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల గడుస్తున్నా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నాడు తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని దీనివలన ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంలో ఆలస్యం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ శాఖలో ఖాళీలు మొత్తం భర్తీ చేస్తామని నిరుద్యోగులను నమ్మించి వారి ఓట్లను దండుకొని అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తాను నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించాడు మాట తప్పను మడమ తిప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇచ్చిన మాట ఏమైంది అని ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన విమర్శించారు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ పోస్టులు మినహాయించి ఏ ప్రభుత్వ ఉద్యోగానికి నోటిఫికేషన్ ఇవ్వలేదని ఎస్సై కానిస్టేబుల్ ఆరువేల పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చి ప్రిలిమినరీ ఎగ్జామ్ నిర్వహించి క్వాలిఫై అయిన వేలాదిమంది అభ్యర్థులు ఈవెంట్స్ కు ఎదురు చూస్తూ ఉంటే ఇప్పటివరకు ఈవెంట్స్ నిర్వహించకుండా నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చలగాటమాడుతుందని ఆయన విమర్శించారు అభ్యర్థులకు ఈవెంట్స్ నిర్వహించడంతోపాటు గ్రూప్1,2, పోస్టులు పెంచి నోటిఫికేషన్ విడుదల చేయాలని మెగా డీఎస్సీ ద్వారా 55 వేల ఉపాధ్యాయ పోస్టులకి నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రతి జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచిత కోచింగ్, మెటీరియల్ రాష్ట్ర ప్రభుత్వమే అందించాలని, ఉద్యోగ అవకాశాలకు వయోపరిమితి 45 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేస్తూ రేపటినుండి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి, రాష్ట్ర మంత్రులకు ఎస్ఎంఎస్ లు (ఎస్ఎంఎస్) పంపించడం, ఎమ్మెల్యేలకు మంత్రులకి వినతి పత్రాలు సమర్పిస్తామని జరుగుతుందని ఆ నిరసనలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను ఏక తట్టి పైకి తెచ్చి కలిసి వచ్చే విద్యార్థి యువజన సంఘాలతో కలిసి సీఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బీసన్న, నాయకులు శేషన్న చంటి హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు.



-మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి.

పెద్దకడుబూరు జూలై 7 విభారె న్యూస్.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రానికి భవిష్యత్ అని మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు,శుక్రవారం మంత్రాలయం నియోజకవర్గం లో పెద్దకడుబూరు మండలం, తారాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బి.టి.నాయుడు అధ్యక్షతన జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులతోపాటు నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొన్నారు. వేలాదిగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలనుదేశించి కోట్ల మాట్లాడుతూ జగన్ పాలన అవినీతిమయంగా మారిపోయిందని మండిపడ్డారు. తన తండ్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండుసార్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించినా ఏనాడు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని నిజాయితీగా పరిపాలించామని గుర్తు చేశారు. టిడిపి కార్యకర్తలపై పోలీసులు చేత తప్పుడు కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,వచ్చే ఎన్నికల్లో జగన్ సర్కారుపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. టిడిపి మహానాడు వేదికగా టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన మహిళలకు "మహాశక్తి", యువ గళం, అన్న దాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ ఆరు అంశాల మిని మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకుపోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు.జిల్లా రైతాంగం కోసం తాను రాజకీయ మార్పు కోరి చంద్రబాబు సహకారంతో వేదవతి,గుండ్రేవుల, ఆర్.డి.యస్, కుడికాలువ, ఎల్.ఎల్.సి.అండర్ గ్రౌండ్ పైప్ లైన్ సాగునీటి ప్రాజెక్టులకు జీ.వో.లు తీసుకువస్తే అధికారం చేపట్టిన తర్వాత జగన్ పనులు ప్రారంభించకపోవడం రైతు ద్రోహిగా మిగిలిపోయారని ఆరోపించారు. పెండింగ్ ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా సీఎంపై ఒత్తిడి తెచ్చే దమ్ము, ధైర్యం జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎక్కడిదన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి జిల్లా రైతులకు అంకితం చేసి కోట్ల కుటుంబం మాట నిలబెట్టుకుంటుందని జిల్లా ప్రజలకు మారో సారి "భరోసా" ఇచ్చారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పసుపు జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

# మహానంది క్షేత్రంలో ఆర్టిఐ కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్ :- మహానంది క్షేత్రంలో శుక్రవారం ఆర్టిఐ కమిషనర్ శ్రీనివాసులు పూజలు నిర్వహించారు. ఆర్టిఐ కమిషనర్ శ్రీనివాసులు కు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి. తహసీల్దార్ జనార్ధన్ శెట్టి స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దృశ్యాలు వతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# దళితులను దగా చేస్తున్న జగన్మోహన్ రెడ్డి.

ప్రభుత్వంను విమర్శించిన ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు.



కర్నూలు జూలై 7 విభారె న్యూస్. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దళితులను దగా చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ సి బజారన్న విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ ప్రమోషన్లపై రాజ్యాంగ చట్టం ప్రకారం సుప్రీంకోర్టు ఆదేశానుసారం అమలు పరచవలసిందిగా ఎస్సీ ఎస్టీ ప్రమోషన్లను రాకుండగా కమిటీలను వేసి ఎస్సి,ఎస్టీల ఆర్థిక అభివృద్ధిని వారి యొక్క జీవన ఉపాధి పైన దెబ్బతీస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రమోషన్ల విషయంలో మీ నిర్ణయం మార్చుకోకపోతే అణగారిన వర్గాలు మీకు తగిన గుణపాఠం చెపుతారని బజారన్న హెచ్చరించారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం వారి విద్యా, ఉపాధి విధానాల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నో రాయితీలను కల్పించి ఎన్నో పథకాలు అమలు చేస్తూ 57 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నింటిని రద్దు చేస్తూ ఉద్యోగాలలో ఉన్న ప్రమోషన్లు కూడా రద్దు చేస్తామంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకునే ప్రసక్తి ఉండదని ఇప్పటికైనా పునరాలోచన చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రావలసిన సంక్షేమ పథకాలు హక్కులను అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి హెచ్ బజారన్న డిమాండ్ చేశారు.

# అందరి రక్షణ ...జగనన్న సురక్ష.

ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రా రెడ్డి

ఎమ్మెల్సీ ఇసాక్ బాష



నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్ :-. అందరికీ రక్షణ. జగనన్న సురక్ష అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. శుక్రవారం సాయిబాబా గుడి వద్ద 10-12 వార్డుల కౌన్సిలర్లు షేక్ అబ్దుల్ మజీద్. కేవి శ్యామ్ సుందర్ లాల్ ఆధ్వర్యంలో వార్డులకు సంబంధించి జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రా కిషోర్ రెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష పాల్గొన్నారు . వారు మాట్లాడుతూ . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల ఎంతో మేలు జరగడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే 11 రకాల సర్టిఫికెట్లు అప్పటికప్పుడు అక్కడికక్కడే మంజూరు చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి కార్యక్రమం ఏ ప్రభుత్వము నిర్వహించి ప్రజలకు మరియు విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సర్టిఫికెట్లు ఒక్కరోజులోనే మంజూరు చేయలేదని ఆ ఘనత వైయస్ ఆర్. జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందన్నారు . ఆదాయ, కుల ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్, ఈడబ్ల్యూఎస్, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల మార్పులు చేర్పులు, ఆధార్ అనుసంధానం, కౌలు కార్డులు రైతుల పొలాలకు సంబంధించి ఆన్లైన్ లో నిక్షిప్తం తదితర వాటికి సంబంధించి అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చేయడంతో పాటు సంబంధిత పత్రాలను ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహబున్నిసా. మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. ఎమ్ ఈఈ రమణ మూర్తి. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. డీఈలు శ్రీనివాసులు రెడ్డి. జయబారత్ రెడ్డి. మదు కుమార్. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మాజీ కౌన్సిలర్లు అనిల్ అమృత రాజ్. కత్తి శంకర్ . వైసీపీ నేతలు. సచివాలయ సిబ్బంది గ్రుహ సారధులు. వాలంటీర్లు. పాల్గొన్నారు.

# సెల్ఫీల బ్రీడ్జీ వద్దు - - - బ్రిడ్జి కం బ్యారేజీ కావాలి



నంద్యాల మా ప్రతినిధి జూలై 07 విభారె న్యూస్:- సెల్ఫీల బ్రిడ్జి వద్దు బ్రిడ్జి కం బ్యారేజీ బ్రిడ్జి కావాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా అధ్యక్షులు వి రమణారెడ్డి అన్నారు. రాయలసీమకు రావాల్సిన నీళ్ళు,నిధులు,నియామకాలలో సమాన వాటా కోసం, రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలను చైతన్య పరుస్తూ రాయలసీమ ప్రాంత అభివృద్ధే ఏకైక లక్ష్యముగా రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు యం. వి. రమణారెడ్డి, మండల నాయకులు గొల్ల చిన్న నారాయణలు అన్నారు.శుక్రవారం మండల కేంద్రం బండి ఆత్మకూరు శ్రీ లక్ష్మి జనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ గ్రామ పెద్దల సమావేశం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అప్పర్ భద్ర ప్రాజెక్టు కర్ణాటక ప్రభుత్వం కడితే కర్నూలు - కడప ( కె సి కెనాల్ ) కాలువకు చుక్క నీరు దిగువకు రాదని, ఆయకట్టు సాగుకు కాదుకదా తాగు నీటికి కటకట ఏర్పాడుతుందన్నారు.సంగమేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) వల్ల రాయలసీమ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మిస్తే సుమారు 70 టీ ఎంసీ ల నీరు ఆగి రాయలసీమ ప్రాజెక్టులకు అందుతుందని, సాగు తాగు నీటి కష్టాలు తొలగి కరువు, వలసలు ఆగుతాయని వివరించారు.ఈ సమావేశంలో బండి ఆత్మకూరు గ్రామ పెద్దలు బైరెడ్డి లక్ష్మి రెడ్డి, సుధాకర్ రెడ్డి, కావేటి నారాయణ, చెదుల్ల చంద్రశేఖర్ రెడ్డి, సీమ రామిరెడ్డి, ఇటుకల శ్రీనివాస్ రెడ్డి, మారసు నారాయణ, ఇ. ఓబుళరెడ్డి, కె. ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొని ఛలో ఢిల్లీ ప్రచార కరపత్రాలు గ్రామంలో పంపిణి చేశారు.

# గాయత్రి దేవి ఆలయంలో చోరీ.



ఎమ్మిగనూరు టౌన్ జూలై 7 విభారె.స్థానిక గీతానగర్ లోని గాయత్రి దేవి ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. సీసీ కెమెరా వైర్లు కట్ చేసి, తాళాలు పగలగొట్టి దుండగులు హుండీని ఎత్తుకెళ్లారు. శుక్రవారం ఉదయం ఆలయ పూజారి దేవాలయం తలుపులు తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వేలిముద్రల ఆధారంగా విచారణ జరుపుతున్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190